తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
బుధవారం
03 సెప్టెంబర్ 2025
పేజీలు : 10
Follow :

## పేదల గుండెల్లో..
# వైయస్సార్ పదిలం



**జడ్చర్ల, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** పేదల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్థానం పదిలమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం 44వ జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ సమీపంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆచరణలో పెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో అమూల్యమైన మార్పులు వచ్చాయని, ఆయన సంకల్పం మనకు మార్గదర్శకంగా మారిందని, నియోజకవర్గ ప్రజల అభివృద్ధి లక్ష్యంగా వైయస్సార్ మార్గంలో కొనసాగుతామని, రాష్ట్రంలో విద్యా, వైద్యం, అభివృద్ధి కోసం వైయస్సార్ ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మార్కెట్ చైర్ పర్సన్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు నిత్యానందం, కోనేటి నరసింహులు, పున్న కాశీ విశ్వనాథ్, రమేష్ యాదవ్, శివ కుమార్, యాదయ్య, ఆనంద్ పాల్గొన్నారు.



**ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి**
**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 2 జనంసాక్షి**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వనపర్తి నియోజక వర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయన సేవలను కొనియాడారు. మంగళవారం హైదరాబాద్ మాదాపూర్‌లో గల కార్యాలయంలో వైయస్ఆర్ చిత్ర పటానికి ఆయన పూల మాలు వేసి నివాళులర్పించారు. వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎస్ ఎల్ ఎన్ రమేష్, ఆర్యభవన్ శీను, కొత్తకోట శేఖర్ లు పాల్గొన్నారు.

**ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నేత వైయస్**
**- వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**

వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. మిగతా 2లో..

# 'కాళేశ్వరం' అవినీతి విచారణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు




**'కాళేశ్వరం' అవినీతి విచారణపై**
**కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు**
**అంతన్నారు.. ఇంతన్నారు.. చివరికి చేతకాక సీబీఐ విచారణ అంటున్నారు**
**ఎంపీ డికె అరుణ**

**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ చేపట్టేందుకు సీబీఐకి అప్పగించాలని భాజపా ముందే కోరిందని భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ డికే.అరుణ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉండి ఉంటే అధికారం లోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణను సీబీఐకి అప్పగించేవారని డికే. అరుణ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భాజపా జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతిని బయటకు కక్కిస్తాం, అవినీతి పరులను జైలుకు పంపిస్తామన్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుని ఉంటే బాగుండేదని ఆమె పేర్కొన్నారు. అదికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించకుండా కమిషన్ వేసిందన్నారు. ఆ రిపోర్టు లో ఏం మాయ చేశారో, ఏ గోప్యంగ ఉంచారో ఎవ్వరికీ తెలియదన్నారు. అసెంబ్లీలో చర్చ పెట్టి.. లోపాయికారి ఒప్పం దంతోనే మధ్య రాత్రి తర్వాత సిబిఐకి అప్పగిస్తున్నామనడం అనుమానస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 20 నెలల తర్వాత తాత్సారం చేసి, నీరుగార్చి, లోసుగులన్ని గుర్తించి, వాటిన్ననిటిని గుర్తించి కప్పిపుచ్చే ందుకే సీబీఐకి అప్పగించినట్టు భావించాల్సి వస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్, భారాస పార్టీ మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని స్పష్టంగా అర్థమైతుందన్నారు వారిని విచారణ నుంచి మిగతా 2లో..

# సిఎం నేడు పాలమూరు పర్యటన

**- సి.ఎం.పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్‌పి**
**- ఎస్. జి.డి.ఫార్మా రెండవ యూనిట్‌ని ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి**







**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 02(జనం సాక్షి):** మూసాపేట మండలం వేముల గ్రామంలో ఎస్. జి.డి.ఫార్మా. - కోజెంట్ టెక్నాలజీ రెండవ యూనిట్‌ను సెప్టెంబర్ 3న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకితో కలిసి పరిశీలించారు. హెలిపాడ్ ఏర్పాట్లు, మీటింగ్ ఏర్పాట్లు,వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక శాఖ అగ్నిమాపక వాహనం సిద్ధంగా ఉంచాలని సూచించారు. హెలిపాడ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఎస్.పి. బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి,డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు,ఆర్.డి. ఓ.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తీరనున్న యూరియా సమస్య


**- మహబూబ్ నగర్‌కు వచ్చిన 550 మెట్రిక్ టన్నుల యూరియా**



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 02(జనం సాక్షి):** మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన యూరియాను అన్ని మండలాలకు అవసరం బట్టి సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,జడ్చర్ల శాసన సభ్యులు జె.అనిరుధ్ రెడ్డితో కలిసి జడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్ షెడ్‌కు వచ్చిన యూరియా రేక్‌ను పరిశీలించారు. మహబూబ్ నగర్,నాగర్ కర్నూల్,నారాయణ పేట జిల్లాలకు కలిపి 1500 మెట్రిక్ మిగతా 14లో..

# చినుకు పడితే రోడ్డంతా చిత్తడే





**- మర్రిపల్లి నుండి చారకొండకు ఫోర్ వే రహదారి వేయాలి**
**- భూమి పూజకు పరిమితమైన రామాపురం చంద్రాయన్ పల్లి రోడ్డు**
**- బిజెపి జిల్లా నాయకులు చింతపల్లి కిరణ్ గౌడ్**

**చారకొండ,సెప్టెంబర్ 02 (జనంసాక్షి)** మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్లు గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం అని బిజెపి మండల నాయకులు కిరణ్ గౌడ్ అన్నారు. మంగళవారం కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలుపుతూ చారకొండ మండల కేంద్రం నుండి మర్రిపల్లి వరకు నాలుగు లైన్ల బీటీ రోడ్డు నిర్మించాలని, బీటీ రోడ్డు నిర్మించడం వలన మండల కేంద్రము కు వచ్చి వాహనాలు సజావుగా వెళ్లిపోతాయని ఎలాంటి ఇబ్బందులు కలగవని అన్నారు. అదేవిధంగా రామాపురం,చంద్రాయన్ పల్లి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని ఇటీవల కురిసిన వర్షాలకి రోడ్లు గుంతల మయంగా మారి రోడ్డు కు రెండు వైపులా కంప చెట్లు రోడ్డు కనిపించకుండా



## మృతుడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు

**ఊర్కొండ సెప్టెంబర్ 02 , (జనం సాక్షి)**
మండలంలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన దుబ్బ భాస్కర్ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం 10000/- రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఊర్కొండ మండల అధ్యక్షులు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు దుబ్బ మల్లేష్, బాల్ రాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ వనజ బాలస్వామి, మాధారం శ్రీనివాస్ గౌడ్, దుబ్బ యాదయ్య, సల్వాది నాగరాజు, గోరటి చంద్రశేఖర్, జెట్టి హరికృష్ణ, మాడుగుల మల్లేష్, దుబ్బ మల్లేష్, దుబ్బ వెంకటయ్య, నెల్లికుదురు కుమార్, దుబ్బ బాలస్వామి, దుబ్బ నరేష్, దుబ్బ రాజు, దుబ్బ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి సేవలు మరువలేనివి

- ఈ నెల 4న దివంగత జగదీశ్వర్ రెడ్డి విగ్రహావిష్కరణ
- హాజరుకానున్న డిప్యూటీ సీఎం, టీపీసీసీ అధ్యక్షులు
- టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్




**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 02(జనం సాక్షి):**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత, ఈ ప్రాంత అభివృద్ధి కోసం దివంగత మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాలు, భావజాలం కోసం అధికారంలో ఉన్నా లేకున్నా జగదీశ్వర్ రెడ్డి పని చేశారని గుర్తుచేశారు. విద్యార్థిదశ నుంచి రాష్ట్ర, జిల్లా రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. టీడీపీ హయాంలో ఈ ప్రాంతంలో సాగు, తాగునీటి కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం పార్టీకి చెందిన ఇతర నాయకుల తో కలిసి కొల్లాపూర్ నుంచి నారాయణపేట, అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్రలు చేసినట్లు తెలిపారు. ఈనెల 4న జిల్లా కేంద్రం పద్మావతీకాలనీలోని గ్రీన్ బెల్టులో మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణ రావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు పాల్గొం టున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనా లని ఆయన కోరారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు సర్సింహారెడ్డి, నాయకులు వినోద్ కుమార్, చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, రాజేందర్ రెడ్డి, గోపాల్ యాదవ్, జహీర్ అఖ్తర్, అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## సిబిఐ విచారణను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

**రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీతో నిరసన**

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్**

**మక్తల్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణలను ఆదేశించడాన్ని నిరసిస్తూ మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చేతులు కలిపి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీయడం కోసం ముగ్గురు కలిసి కుట్ర పన్నుతు న్నారని వారు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును మూసి వేయడంతో గోదావరి నీళ్లను ఆంధ్ర ప్రాంతానికి తరలించకపోవడానికి ఈ తతంగమంతా నడుస్తుందని వారన్నారు. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం వెంబడే ఉపసంహరించుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజులో మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. అనంతరము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినపత్రాన్ని అందజేశారు. అంతకుముందు స్థానిక మాజీ శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు సైకిల్ మోటార్ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్దకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నరసింహా యాదవ్, బోయ లక్ష్మన్, వసంత్ గౌడ్, నారాయణరెడ్డి, వెంకటయ్య గౌడ్, వసంత్ గౌడ్, లక్ష్మణ్, మాజీ ఎంపిటిసిలు అసిరెడ్డి, వెంకటయ్య, మాజీ కౌన్సిలర్, చందాపూర్ అశోక్ గౌడు, జుట్లశంకర్, జుట్ల సాగర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# భాషా పండితుల పాత్ర కీలకం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్**




**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 02(జనం సాక్షి):**
విద్యార్థులను మలచడంలో భాషా పండితుల పాత్ర చాలా కీలకమైనదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల బాషా పండితులకు మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నప్పటి నుంచి అన్ని ల్యాంగ్వేజెస్‌లో మెరుగ్గా రాణించడానికి భాషా పండితులు సహకరించారని అందువల్ల ఈ రోజు ఏ వేదక మీదైనా అనర్గళంగా మాట్లాడగలనంటే అది మా భాషా పండితుల ఆశీర్వాదమే అని అన్నారు. మ్యాథ్స్, సైన్స్, బయాలజీ, సోషల్ స్టడీస్ సబ్జెక్టుల్లో పట్టు సాధించేందుకు ల్యాంగ్వేజెస్ ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. ఇతర సబ్జెక్టులను సులభంగా అర్థం చేసుకోవచ్చు అని ఆయన అన్నారు. శతశాతం కార్యక్రమం ద్వారా పాఠశాలలో విద్యార్థుల డ్రాపౌట్స్ తగ్గాయని ఇది ఎంతో సంతోశించదగ్గ విషయం అన్నారు. కార్పోరేట్ విద్యావ్యవస్థ ద్వారా గత పది పదిహేనేళ్ళుగా ల్యాంగ్వేజెస్‌ను విద్యార్థులు తల్లిదండ్రులు సైతం విస్మరిస్తూ వస్తున్నారని, ప్రధానంగా సైన్స్, మ్యాథ్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టుల్లో మాత్రమే విద్యార్థులకు మెలుకువలు నేర్పించి, ల్యాంగ్వేజెస్‌ను విస్మరించే ప్రయత్నం జరిగిందన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బందులు తెచ్చిపెట్టే అంశం అన్నారు. భాషమీద పట్టు ఉండే వారికే నాయకత్వ లక్షణాలు ఉంటాయన్నారు. పివి నర్సింహారావు, ఎన్టీఆర్ లాంటి వారు భాషపైన పట్టు సాధించారు కాబట్టే నాయకత్వాన్ని పునికిపుచ్చుకున్నారని అన్నారు. ఉపాధ్యాయులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, విద్యార్థులకు సూచనలు సలహాలు ఇస్తూ అన్ని సబ్జెక్టులలో కేవలం పాస్ మార్కులతో కాకుండా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పుస్తక పఠనం అలావాటు చేయాలని, నిత్యం ఏదైనా దిన పత్రికను విద్యార్థుల చేత చదివించాలని, పత్రికలు చదివితేనే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పడుతుందన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా, నాగరికులుగా తయారు చేయడానికి భాషా పండితులు పనిచేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రిజిస్టర్ మేయింటేన్ చేయాలన్నారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ఎన్నో కంపెనీలు మన దేశానికి వచ్చే అవ కాశం ఉందన్నారు. మన పిల్లలు ప్రపంచంలో ఎవరికీ తీసిపోరన్నారు. మన జిల్లాను కాపాడేది కేవలం విద్య ఒక్కటే అన్నారు. మనకు చదువు ఒక్కటే వనరులు కాబట్టి, పెట్టుబట్టి వరంగల్ నగరానికి తేలిపోయే ఐఐఐటి కళాశాలను పట్టుబట్టి మహబూబ్ నగర్‌కు తీసుకురావడం జరిగిందన్నారు. రానున్న వార్షిక ఫలితాల అనంతరం మహబూబ్ నగర్ గురించి రాష్ట్ర వ్యాప్తంగా చర్చించేలా చేస్తానని, మీరు క్షేత్రస్థాయిలో పనిచెయాల ని ఆయన సూచించారు. ఉత్తీర్ణత శాతం పెంచడమే కాదు, పోటీ పరీక్షల్లో సైతం విద్యార్థులు విజయం సాధిం చాలని ఆయన ఆకాంక్షించారు. కనీసం ప్రతి పాఠశాల నుంచి ఒక్కరు ఐఐఐటి కళాశాలలో సీటు సంపాదించే విధంగా విద్యార్థు లకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ మాట్లా డుతూ బడుగుల జీవితాల్లో వెలుగులు నింపాలనుకున్న ఏకైక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అని, తలరాతను తరతరాలు మార్చాలనుకొనే సంకల్పం ఎమ్మెల్యే దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, సిఎంఓ బాలు యాదవ్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఎంఇఓ తదితరులు పాల్గొన్నారు.





# గణేష్ రూట్ మార్గాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ







**మక్తల్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**
గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మక్తల్‌లో పర్యటించారు. ముందుగా ఆజాద్ నగర్, యాదవ్ నగర్, గాంధీనగర్ ఏరియాలో ఏర్పాటుచేసిన గణపతులను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం గణేష్ మండప నిర్వాహకులకు భద్రతపరమైన సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలని, మండపం దగ్గర ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డీజే లకు అనుమతి లేదని అందరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ తెలిపారు. అనంతరం గణేష్ శోభయాత్ర రూట్ మార్గాన్ని పరిశీలించారు. గణేష్ వెళ్లే రూట్ మార్గంలో కరెంట్, కేబులు వైర్లు లేకుండా చూడాలని సూచించారు. వాహనాలు రోడ్డు పై వెళ్లడానికి మార్గాన్ని క్లియర్గా ఉంచుకోవాలని ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. ప్రార్థన మందిరాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డుపై గుంతలు ఉన్న దగ్గర ప్యాచ్ వర్క్ చేయించాలని చెప్పారు. అనంతరం వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే మినీ ట్యాంక్ బండ్ ను ఎస్పీ పరిశీలించారు. ట్యాంక్ బండ్ పరిసరాలను క్లీన్ గా ఉంచాలని, ట్యాంక్ బండ్ దగ్గర బారికెట్స్ ఏర్పడుతోపాటు గణేష్ విగ్రహాలు వేయడానికి క్రేన్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండగ రెండు ఒకేసారి రావడం వల్ల ప్రజలంత శాంతియుతంగా కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకోవాలని మతసామరస్యాన్ని చాటాలని తెలిపారు. జిల్లా పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. గణేష్ మండపాలకు జియో టాగ్ చేయడం జరుగుతుందని ఏక్కడ ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అలాగే మండల పరిధిలో ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే సంబంధిత లోకల్ పోలీసులకు లేదా డయల్100 కి సమాచారం ఇవ్వాలని వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పండుగల సందర్భంగా ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరిం చాలని ఎస్పీ కోరారు. ఎస్పీతో పాటు సీఐ రామ్ లాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం అవినీతి కుటుంబ పంచాయితీగా మారింది..

**కమీషన్లు బయట పడతాయనే బీఆర్ఎస్ ధర్నా చేస్తోంది..**
**సీబీఐపై బీఆర్ఎస్ నేతల తీరును ప్రజానీకం గమనిస్తోంది..**
**ధర్నాలు చేయడం కాదు క్లీన్ చిట్ కోసం మోదీ వద్ద పైరవీలు చేసుకోండి..**
**బీఆర్ఎస్ నేతల తీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫైర్**

**జడ్చర్ల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**
తనకు రావాల్సిన కమీషన్లు రాలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రోడ్డు ఎక్కుతుంటే, సీబీఐ ఎంక్వైరీ జరిగితే తమ నాయకుడు చేసిన తప్పులు బయట పడతాయని బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం అవినీతి పంచాయితీ ఇప్పుడు బీఆర్ఎస్ నేతల ఇంటి పంచాయితీగా మారిందని ఎద్దేవా చేసారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక టీఎంసీ సామర్థ్యం పెంచే పేరుతో ఉన్న నిధులన్నీ అక్కడికే తరలించేసారని, ఇది తప్పని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు అప్పుడే ధర్నా చేసి ఉంటే 32 వేల కోట్లతోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి ఉండేదని చెప్పారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అనిరుధ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై జస్టిస్ ఘోష్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించారని ప్రస్తావించారు. అయితే జరిగిన అవినీతిని నిగ్గు తేల్చాలని సీబీఐ విచారణకు ఆదేశిస్తే తమ కమీషన్ల భాగోతం బయటపడుతుందని బీఆర్ఎస్ నేతలు సీబీఐ విచారణ వద్దంటూ ఎమ్మార్వో కార్యాలయాల ముందు ధర్నా చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఈ విషయాలను గురించి బాగా ఆలోచిస్తున్నారని చెప్పారు. కమీషన్ల కోసమే మేము ధర్నా చేస్తామనే రీతిలో బీఆర్ఎస్ నేతల తీరు ఉందని దుయ్యబట్టారు. ఈ కమీషన్ల కోసమే ఎమ్మెల్సీ కవిత ఈరోజున రోడ్డు మీదికి వచ్చిందని వ్యాఖ్యానించారు. కమీషన్లలో కవిత కు కూడా వాటాలివ్వాలని కూడా మీరు ధర్నాలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. ఇంటిలో ఆస్తి పంపకాలు సరిగా జరగకపోతే ఇంట్లోనే కొట్లాడుకుంటారని, అప్పటికీ వాటాలు సరిగా తేలకపోతే ఆ తర్వాత రోడ్డు మీదకు వస్తారని ప్రస్తుతం బీఆర్ఎస్ లో అలాంటి పరిస్థితే ఉందని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం అవినీతిలో కవితకు కూడా వాటా వచ్చి ఉంటే ఆమె బయటకు వచ్చి ఉండేది కాదని పేర్కొన్నారు. కాళేశ్వరంలో ఖచ్చితంగా తప్పు జరిందన్నారు. ఉమ్మడి పాలమూరు మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆరోజు పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ కు కాకుండా, కాళేశ్వరంకి ఒక టీఎంసీ పెంచారనీ, అప్పుడు మీరు ఎందుకు ధర్నా చేయలేదని ప్రశ్నించారు. ఆరోజున ధర్నా చేసి ఉంటే కాళేశ్వరానికి ఒక టీఎంసీ పెంచకుండా పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ కు కేవలం 32 వేల కోట్ల నిధులు ఇచ్చి ఉంటే ఈరోజు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయ్యేదనీ అభిప్రాయపడ్డారు. ఉదండాపూర్ బాధితులంతా రోడ్డు మీదకు వచ్చారని అప్పుడు ధర్నా ఎందుకు చేయలేదని నిలదీసారు. ఉదండాపూర్ నిర్వాసితులు ముఖ్యమంత్రిని కలవాలని వెళ్తుంటే వారిని అరెస్ట్ చేసారని అప్పుడు ఎందుకు ధర్నా చేయలేదని ఇప్పుడు కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ పెట్టారని ధర్నా చేయడం సిగ్గు చేటని అనిరుధ్ రెడ్డి దుయ్యబట్టారు. సీబీఐ అనేది దేశంలోనే ప్రతిష్టాత్మకమైన దర్యాప్తు సంస్థ అని వారు విచారణ చేసి అవినీతి జరగకుంటే, అవినీతి జరగలేదని నివేదిక ఇస్తారని, అప్పుడు మేము తప్పు చేయలేదని బీఆర్ఎస్ నేతలు ప్రజల వద్దకు వెళ్లవచ్చునని చెప్పారు. కానీ కాళేశ్వరంలో అవినీతి జరిగింది కాబట్టే సీబీఐ విచారణే వద్దని వారు ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో ఉన్న ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను పట్టుకొని మోదీ వద్దకు వెళ్లి తమకు క్లీన్ చిట్ కోసం పైరవీలు చేసుకోండి తప్ప ఇలా రోడ్ల మీదికి వచ్చి కూర్చోవద్దని అనిరుధ్ రెడ్డి హితవు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయినా కూడా దివంగతనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను, ప్రవేశ పెట్టిన పథకాలను ఇప్పటికీ ఇరు రాష్ట్రాల ప్రజలు గుర్తుంచుకున్నారని కితాబిచ్చారు. వైయస్సార్ కు ఘన నివాళులు అర్పించారు.



# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌లు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

**అచ్చంపేట సెప్టెంబర్ 2 జనం సాక్షి :**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వేయింటింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లో 8 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఆర్డీవో కార్యాలయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఎఫ్ఐ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎండి సయ్యద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ వెళ్ళిపో మేరకు ఆర్డిఓకి వినతిపత్రం అందించారు. కావున రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు లేక చదువుకు దూరం అవుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అచ్చంపేట డివిజన్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ డివిజన్ కమిటీ సభ్యులు, విజయ్, సోను, శివ, రమేష్, శిరీష, మానస, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.



# యూరియాను కూడా ఇవ్వలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిఆర్ఎస్ నాయకులు పోకల మనోహర్**
**- పట్టణంలో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా**



**అచ్చంపేట సెప్టెంబర్ 2 జనం సాక్షి :** రైతులకు యూరియాను కూడా ఇవ్వలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం అవసరమా అని బిఆర్ఎస్ నాయకులు పోకల మనోహర్ ప్రశ్నించారు. కేటీఆర్ పిలుపు మేరకు అచ్చంపేట పట్టణంలోనీ లింగాల చౌరస్తాలో రైతులకు యూరియా సరఫరా చేయాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతూ మార్పు మార్పు అని మళ్లీ ఎరువుల కోసం గోసపడిన ఎనుకటి రోజులను తెచ్చారని రైతులు వాపోతున్నారని, పంటలకు యూరియా అందించాల్సిన సమయంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 7 ఎకరాలకు రెండు బస్తాల యూరియానే ఇస్తే, రైతులం ఏమి అయిపోవాలే లక్షల పెట్టుబడి పెట్టినం రైతులకు యూరియా కూడా ఇచ్చే స్థోమత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. గత నెల రోజుల నుండి రాత్రనకా.. పగలనకా.. విక్రయ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నా కనీసం పట్టించుకోవడంలేదని వర్షాలు పడుతున్నా లెక్కచేయకుండా తడుస్తూ క్యూలో పడిగాపులు కాస్తూ రోజంతా లైన్లో ఉన్నా ఒక్క యూరియా బస్తా దొరకకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్న వైనం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొత్త రవీందర్ రావు, స్థానిక కౌన్సిలర్లు కుత్బుద్దీన్, రమేష్ రావు, అంతటి శివ, నాయకులు రహమత్, వావిళ్ళ తిరుపతి యాదవ్, ఖలీల్ ఖాన్, కొర్ర వంశీ, శ్రీకాంత్, కిట్టు పటేల్, సోషల్ మీడియా ఇంచార్జి పిల్లి బాలరాజు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**మక్తల్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**
మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని మంత్రి వాకిటి శ్రీహరి నివాసంలో సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి వాకిటి శ్రీహరి సోదరులు మాజీ ఉపసర్పంచ్ వాకిటి శేషగిరి లబ్ధిదారులకు అందజేశారు. పంచలింగాల గ్రామానికి చెందిన సిద్ధారెడ్డి (30,000), ఖానాపూర్ గ్రామానికి చెందిన సొంగ హరీష్ (14,000), ఖానాపూర్ గ్రామానికి చెందిన బోయ ఆనంద్ (38400) అందజేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు నాగేష్, ఆనంద్, కావలి రాజేందర్ పాల్గొన్నారు.

# 'కాళేశ్వరం' అవినీతి విచారణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



ఎందుకు తప్పించే ప్రయ త్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎంక్వయిరీ కమిషన్ ఇచ్చిన నివేదికలో రిపోర్టును తారుమారు చేసే ప్రయత్నంలో భాగంగానే సిబిఐ విచారణకు ఆదేశించారని, ఆ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత వరకు సహకారం అందిస్తుందో ఎవ్వరికి తెలియ దన్నారు. కాంగ్రెస్ పార్టీకి వాళ్ళు వేసిన కమిషన్ మీదనే వారికి నమ్మకం లేదా..? అని ప్రశ్నించారు. విచారణ కమిటీ నివే దికలో ఏం తెల్చారు. ఎవరిని దోషులుగా చూపారో ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారు వేసిన కమిటీ మీద వాళ్ళకే నమ్మకం లేకపోవడం ఆచర్యం వేస్తోందన్నారు. ఆ కమిటీ సూచనల ప్రకారం నిందితులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి సీబీఐకి అప్పగించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు రెండు కూడా దొందూ దొందే.. అని దొంగలు దొంగలు గట్లు పంచుకున్నట్లు ఉందన్నారు.

**డైలాగ్స్ వద్దు.. దోషులు మిరే..**
ఈ రాష్ట్రాన్ని 10 ఏళ్ల పాటు ఏలింది కల్వ కుంట్ల కుటుంబమే.. బిఆర్ఎస్‌లో ఉన్న కెసి ఆర్ కుటుంభం మొత్తానికి కాళేశ్వరం అవి నీతిలో సంబంధం ఉందని డికె అరుణ అన్నారు. అవినీతి జరిగిందని స్వయంగా కవితనే ఒప్పుకుం టుంది. - కానీ.. కెసిఆర్ కు సంబంధం లేదంట.. ఇదెక్కడి చోద్యమనీ విమర్శించారు.

# మాగనూర్ ఐకేపి ఇంఛార్జి ఏపిఎంగా దండు బస్వరాజ్

**మాగనూర్(జనం సాక్షి):** మాగనూర్ మండల ఐకేపి. ఇంఛార్జి ఏపిఎంగా దండు బస్వరాజ్ నియమితులయ్యారు. మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఏపిఎంగా ఉన్న గంగాధర్ నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య మండల కోశాధికారి వెంకటమ్మ, సిసి కురుమన్న, అకౌంటెంట్ రుక్మిణి, తదితరులు ఉన్నారు.



# మిషన్ భగీరథను పకడ్బందీగా అమలు చేసిన ఈఈ మేఘారెడ్డి

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి,సెప్టెంబర్02(జనంసాక్షి):**
గ్రామీణ నీటి సరఫరా శాఖలో డీఈఈగా, ఈఈగా పనిచేసిన మేఘారెడ్డి వనపర్తి జిల్లాలో మిషన్ భగీరథ పథకాన్ని పకడ్బందీగా అమలు చేశారని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి ఆయన సేవలను కొనియాడారు. ఆగష్టు 31న పదవీ విరమణ పొందిన మిషన్ భగీరథ ఈఈ ఈఈ మేఘారెడ్డి ,ఆయన సతీమణి ఉర్దూ మీడియం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ హైమావతిని మాజీ మంత్రి మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి మిషన్ భగీరథ నీటిని జిల్లాలో ఇంటింటికి అందించారని గుర్తు చేశారు. జిల్లాలోని అన్ని ఆవాస ప్రాంతాల తాగునీటి స్థితిగతులపై పూర్తి స్థాయి అవగాహన ఉందన్నారు. శేష జీవితాన్ని సమాజహితం కోసం కేటాయించాలని సూచించారు. సర్వీసులో నిబద్దతతో పని చేసిన ఈఈ మేఘారెడ్డి సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, పరంజ్యోతి నాగన్న యాదవ్, బండారు కృష్ణ, కంచ రవి, దేగ మహేశ్వర్ రెడ్డి, హేమంత్ ముదిరాజ్, సూర్యవంశం గిరి, సునీల్ వాల్మీకి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, నందిమల్ల సుబ్బు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 02 (జనం సాక్షి)**
అమీనాపూర్ మున్సిపల్ పరిధిలోని భవాని పురం పరిధిలో గల భ్రమరాంబా ఎంక్లేవ్ కాలానిలో ఏర్పాటు చేసిన శ్రీ స్దదివినాయక వినాయక ప్రతిమ నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. కాలనీ అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులంతా కలసి వినాయకుడికి వీడ్కోలు పూజను ఘనంగా నిర్వహించగా మహిళలు హారతులను సమర్పిం చారు. అనంతరం వినాయక విగ్రహాన్ని పూలతో అలంకరించిన శకటం పై పెట్టి బాజా చెప్పులతో కాలనిలోని వీదుల్లో ఊరేగించారు.

ఈ సందర్భంగా మహిళలు వినాయక శకటం ముందు నిర్వహింసిన కొళాటం కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. చిన్నారి పిల్లలు నిర్వహించిన ఆటలు, ఉట్టి కొట్టె కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్బంగా నిర్వహించిన లడ్డు వేలంపాటల్లో మేము ఏమి తక్కువ కాదన్నట్లుగా పురుషులతో సమానంగా మహిళమానులు సహితం పోటీ పడ్డారు.

ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలలో, నిమజ్జన కార్యక్ర్‌మంలో కాలనీ అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డితో పాటు సభ్యులు కృష్ణారెడ్డి, సుధాకర్ రావు, శ్రీనివాసరావు, నాగరాజు, సంతోష్ పెట్లోళ్ల, జగన్ మోహన్ రెడ్డి, ముకుందరెడ్డి, జయంత్., రమేష్. శ్రీనివాసు, బాపురెడ్డి రాచీరెడ్డి, కాలాని వాసులు ఎంతో ఉల్లాసంగా పాల్గొన్నారు. మహిళా సభ్యులు చంద్రకళ (పంతులమ్మ) అరుణరెడ్డి,పద్మ, ప్రభావతి, సుభా షిణి, గీతామాధురి, రుక్మిణి పెట్లోళ్ల రామాంజలి, కాలనీ వాసులు పాల్గొన్నారు. వేడుకల్లో తాజా మాజీ వార్డు సభ్యులు నవనీత జగదీశ్వర్ పాల్గొన్నారు.



# వినాయక చవితి వేడుకల్లో మాజీ సర్పంచ్ బి కాంతారెడ్డి



**మానవపాడు, సెప్టెంబర్ 01 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో..మొల్ల వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం దగ్గర 600 మందికి అమరవాయి మాజీ సర్పంచ్ బి కాంతా రెడ్డి అధ్యక్షన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు మంగళవారం చేశారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బురుజుల కాంతారెడ్డి మాట్లాడుతూ అనంత చతుర్దశి రోజున నిమజ్జనం చేస్తారని వినాయకుడి అడ్డంకులను తొలగించే వాడిగా విఘ్న హర్త భావిస్తారని అందుకే ఈ కార్యక్ర మం ప్రారంభించిన వినాయకుడికే తొలి పూజ చేస్తారని ఆయన అన్నారు. ఈ పండుగ సందర్భం గా ప్రతి ఇంట్లో ప్రత్యేక పూజలు చేస్తారని, 21 రకాల పవిత్ర ఆకులను గణేష్ పత్రి ఉపయోగించి పూజ చేస్తార న్నారు.

పార్వతి పరమేశ్వరుల కుమా రుడు పార్వతి మట్టితో గణేశుడిని సృష్టించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వినాయకుడి దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వినాయక యూత్ సంఘం వారు మాజీ సర్పంచ్ బికాంత్ రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు.

# గణపయ్యకు నాగం శశిధర్ రెడ్డి ప్రత్యేక పూజలు

**బిజినేపల్లి సెప్టెంబర్ 2 జనం సాక్షి :**
మండల కేంద్రంలోని ఆనందగిరి కాలనీలోని గణపతి విగ్రహా నికి మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను యువకులు ప్రశాంత వాతావరణంతో భక్తిభావంతో చేపట్టాలని సూచించారు. ఆదిదేవుడిగా మొదటి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిని పూజిస్తే అన్ని విఘ్నాలు తొలగి మంచి జరుగుతుందని అన్నారు. అన్నదానంతో పాటు మహిళలకు ఉచితంగా చీరలను అందజేసిన దాత గంగనమోని క్నుమయ్యను అభినందించారు.



# డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణికి సర్వం సిద్ధం చేయాలి

**- గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**
ఈనెల 6వ తేదీన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ల పంపిణీకి సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ శనివారం రోజున రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డబుల్ బెడ్ రూమ్ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చే యుచున్నందున, అన్ని హంగులతో ఏర్పాట్లను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బ్లాక్ లో నీరు, విద్యుత్తు సదుపాయాలతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టి గృహాలను తోరణాలతో అందంగా అలంకరించాల న్నారు. పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులును చేపట్టాలని, అన్ని గృహాలకు కలరింగ్ పనులు పూర్తి చేయాలన్నారు.

మంత్రి వచ్చే మార్గంలో రోడ్లకు మరమ్మతు పనులను చేపట్టాలని సూచించారు.



85 కోట్లతో పరమాల శివారులో నిర్మించిన 1275 గృహాలలో 715 గృహాలను పూర్తిచేసి, ఎంపికైన లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదగా పట్టాలను అందించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారుల కుటుంబ సభ్యులను కూడా ఆహ్వానించాలని సూచించారు. సమావేశానంతరం క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణా లను శాసనసభ్యులు, సంబంధిత అధికారులతో కలిసి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. హెచ్ 3 బ్లాక్ లో మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరిసరాల వద్ద జెసిబి లతో శుభ్రం చేయించి అందంగా తీర్చి దిద్దాల న్నారు. సభాస్థలితో పాటు పార్కింగ్,భోజనాల ఏర్పాట్లకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఆర్డిఓ అలివేలు, విద్యుత్ శాఖ ఏస్.ఈ. శ్రీనివాస్ రెడ్డి, డిఈ తిరుపతి రావు పంచాయతీరాజ్ ఎస్.ఈ. దామోదర్ డి లక్ష్మన్న, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల లబ్ధిదారుల కళ్ళల్లో అంతులేని సంతోషం



**మక్తల్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏకంగా దశాబ్ద కాలం పాటు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయకుండా, బిఆర్ఎస్ హయాంలో ఎంతో ఇబ్బందులు పడ్డ పేద ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డుల మంజూరీతో పట్టరాని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఈ నెల నుంచే రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా మక్తల్ పట్టణంలోని అన్ని రేషన్ కేంద్రాల వద్ద కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులను కలవగా వారు పట్టలేని సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి లకు ధన్యవాదాలు చెబుతున్నారు. బిఆర్ఎస్ హయాంలో గత 10 సంవత్సరాల నుంచి నూతన రేషన్ కార్డుల కోసం కళ్ళు కాయలు కాసేలాగా ఎదురు చూసామని, అయినా కూడా రేషన్ కార్డులను మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభమైందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రేషన్ షాపులలో కేవలం దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేయగా తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని, ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు రేషన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. కేవలం మక్తల్ పట్టణంలోనే దాదాపు 1000 వరకు నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది సంఖ్యలో నూతన రేషన్ కార్డులు మంజూరై, రేషన్ బియ్యం పంపిణీ కూడా ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బి.గణేష్ కుమార్, ఏ. రవికుమార్ కట్ట వెంకటేష్, మందుల నరేందర్, బోయ వెంకటేష్, కున్సి నాగేందర్, వాకిటి శ్యామ్, వర్కూర్ ఆంజనేయులు, మిస్కిన్ నాగరాజ్, కల్లూరి గోవర్ధన్, ఫయాజ్, టీవీ9 వెంకటేష్, నరసింహులు గౌడ్, అశోక్ గౌడ్, వాకిటి భీమేష్, వాకిటి కృష్ణ, భాస్కర్ , సురేష్ కుమార్, నరసింహ, వాకిటి ప్రవీణ్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్లాస్పూర్ అందరికీ ఆదర్శం కావాలి

**ఎస్సై వెంకటేశ్వర్లు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
గణేష్ ఉత్సవాల నిర్వహణలో నారాయణ పేట మండలంలోనీ ఏక్లాస్ పూర్ గ్రామం మిగతా అన్ని గ్రామాలకు ఆదర్శం కావాలని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామం మొత్తంలో ఒకే ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేసినందున పేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మంగళవారం గ్రామాన్ని సందర్శించి గణపతి దేవుని ఆశీర్వాదం, తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఉత్సవ కమిటీ పెద్దలను, యువకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతి యుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి గ్రామ ప్రజలు తీసుకున్న నిర్ణయం విశేషంగా నిలిచింది అని, గ్రామం మొత్తానికి ఒకే ఒక్క గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా ఎక్లాస్ పూర్ గ్రామస్తులు ఐక్యత, సోదరభావాన్ని చాటారని తెలిపారు. గ్రామస్తులంతా ఈ నిర్ణయం శాంతి భద్రతల పరిరక్షణకు సామాజిక సమైక్యతకు ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. ఒకే విగ్రహం ఏర్పాటుతో ఉత్సవాలు మరింత భక్తి శ్రద్ధతో సాంప్రదాయ వాయిద్యాలతో నిర్వహించుకోవడం సమాజానికి ఆదర్శప్రాయాన్ని అన్నారు. గ్రామంలో యువత డిజే లు, అశ్లీల ప్రదర్శన నుంచి దూరంగా ఉండి, సాంప్రదాయ పద్ధతులలో కేవలం పిల్లల ఆటపాటలు సాంప్రదాయ నృత్యాలతో వినాయక నిమజ్జనం చేయడం ఉత్సవ కమి టీ పెద్దలను యువకులను ఎస్ఐ అభినందించారు. మిగతా గ్రామాలు కూడా ఎక్లాస్పూర్ గ్రామాన్ని ఆద ర్శంగా తీసుకోని గణేష్ ఉత్స వాలను ఘనంగా నిర్వహించాలని ఎస్ఐ కోరారు.



# రక్తదానం చేసి బాలుడి ప్రాణం కాపాడిన నామాజీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
రక్తం లేక ఆపదలో ఉన్న ఏడాది బాలునికి నారాయణపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ రక్తం ఇచ్చి ఆపదనుంచి గట్టెక్కించారు. ఈ సంఘటన మంగళ వారం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగింది. ఊట్కూర్ మండలం చిన్న పోర్ల గ్రామానికి చెందిన హన్మంతు ఏడాది వయసు కుమారుడు వేణుకు శరీరంలో నాలుగు శాతం రక్తము మాత్రమే ఉండడంతో అత్యవసరంగా ఓ నెగిటివ్ o+ బ్లడ్ కావాలని డాక్టర్లు సూచిం చారు. అందుకోసం తండ్రి ప్రయత్నం చేసి ఆ బ్లడ్ గ్రూపు ఉన్న నందు నామాజీనీ సంప్రదించి అడగగానే ఆయన ముందుకు వచ్చి రక్తదానం చేసి రక్తం అందించి ఆబాలుడిని కాపాడారు. రక్తం ఇచ్చిన నందు నామాజీకి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తన రక్తం ఒక భవిష్యత్ ఉన్న బాలునికి ఉపయోగపడడం ఆనందంగా ఉందని నందు నామాజీ అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

**- మాజీ ఎంపిపి అమ్మకోళ్ళ**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతామని నారాయణపేట మాజీ ఎంపిపి అమ్మకొళ్ళ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట పార్టీ కార్యాలయంలో ఆయన మండల పార్టీ అధ్యక్షుడు వి.రాములుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలకే అన్ని రంగాల్లో విఫలం అయిందని అన్నారు. ఇంతవరకు నారాయణపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్దే తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక తట్ట బుట్ట మట్టి వేసి ఒక్క అబ్బివృద్ధి పనులు చేయలేదనీ విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలోనే జిల్లా సాధించామని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని, కలెక్టరేట్ భవనం నిర్మించామని, కరెంటు సమస్య లు పరిష్కరించామని రోడ్లు వెడల్పులు చేసుకున్నామని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పచ్చి వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందనీ అన్నారు.ప్రజలు 20 నెలలకే విసిగి పోయారని రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పట్టం కట్టడం ఖాయమని కాంగ్రెస్‌ను బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు పి.రాములు,భగవంతు,కుమ్మరి రాములు, జలాల్ పూర్ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల అభివృద్ధికి కృషి చేయండి

**- ఎంపికి బిజెపి నేతల వినతి**

**కృష్ణ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** క్రిష్ణ మండలంలోని ఐనపూర్, రైల్వే పరిధిలో ఉన్న అండర్ బ్రిడ్జి రహదారి మరమ్మతు, పలు గ్రామాల రోడ్ల అభివృద్ధి పనుల విషయమై పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మకు మంగళవారం ఉమ్మడి మాగనూర్ మండల బిజెపి నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిజెపి ముఖ్యనాయకులు బలరాంరెడ్డి, జయానంద్ రెడ్డి, ఉమ్మడి మాగనూర్ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మాజీ వైస్ ఎంపీపీ ఆర్ వెంకటేష్, మాజీ అధ్యక్షులు జెగ్గిలి ఉసెనప్ప ఐనాపూర్ గ్రామ నాయకులు నర్సింహా రెడ్డి, జి బస్వరాజ్,ఆర్ శరణు, నర్సింహ, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శంకర్ గౌడ్ సేవలు అభినందనీయం



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్2జనంసాక్షి**

ప్రధానోపాధ్యాయుడిగా సాహిత్య సామాజిక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకుడిగా పలుస శంకర్ గౌడ్ సేవలు ప్రశంసనీయమని ప్రముఖ కవి, నాగర్ కర్నూల్ జిల్లా నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య అన్నారు.ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డ్ గ్రహీత పలుస శంకర్ గౌడ్ ను మంగళవారం ఆయన స్వ గృహంలో నాగర్ కర్నూల్ జిల్లా నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వనపట్ల సుబ్బయ్య మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దడమేగాక తన తీరిక సమయాన్ని సామాజిక సాంస్కృతిక కార్యక్రమాల కోసం వినియోగించిన ఆదర్శమైన వ్యక్తి శంకర్ గౌడ్ అని పేర్కొన్నారు.

బడి నిద్ర,అక్షర దీక్ష, విలు వల మేళ,బాల్య వివాహాల నిషేధం,పుస్తక సేకరణ వంటి కార్యక్రమాలు ఆయనకు ఎంతో పేరు తెచ్చి పెట్టాయని కొనియాడారు. శంకర్ గౌడ్ సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు.

ఈనాటి కార్యక్రమంలో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ప్రతినిధులు సీనియర్ జర్నలిస్ట్ కందికొండ మోహన్ మద్దిలేటి, ఎదిరె కాశన్న ,భైరోజు చంద్ర శేఖర్,కంటే నిరంజనయ్య, బందారు శ్రీనివాస్,రాజశేఖర్ గౌడ్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు

**కృష్ణ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో మంగళ వారం ఎస్సీ వాడలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గల్లి గణనాథుడు ప్రతిష్టించిన వినాయకుడికి భక్తులు భక్తి శ్రద్ధలతో అష్ట ఐశ్వర్యా లతో, ఆయురారోగ్యాలతో గ్రామ ప్రజలు బాగుండాలని, రైతులు పంటలు బాగా పండాలని, వినాయకుడు ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఘనంగా వినాయక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా చిన్నారులు భక్తి గీతాలు పాడుతూ నృత్యా లు చేస్తూ పూజలు నిర్వహించారు. నిర్వాహకులు వెంకటేష్, ఆంజనేయులు, జిందప్ప, నరేష్, జంబయ్య, శ్రీనివాస్,జగదీష్,శివప్ప తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్




**బిజినేపల్లి సెప్టెంబర్ 2 జనం సాక్షి**

గ్రామపంచాయతీ కార్మికులకు గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు వేస్తామని చెబుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు నెల వేదనాలు పెండింగ్లో పెట్టడం దుర్మార్గమని అన్నారు అర్హులైన కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాలని ప్రమాదంలో మరణించిన వారికి 20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు అందజేయాలని మరణిస్తే దహన సంస్కారాల కు 20వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాములు చంద్రశేఖర్ గ్రామపంచాయతీ కార్మికులు జస్వంత్ రామకృష్ణ రమేష్ లక్ష్మమ్మ ఎల్లమ్మ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మక్తల్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**

మక్తల్ నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అధ్వర్యంలో ముందుగాపడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోశాలలో గోమాతలకు పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లోపెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు.




## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

**– మాజీ ఎంపిపి అమ్మకోళ్ళ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ సత్తా చాటుతామని నారాయణపేట మాజీ ఎంపిపి అమ్మకోళ్ళ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట పార్టీ కార్యాలయంలో ఆయన మండల పార్టీ అధ్యక్షుడు వి.రాములు తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలకే అన్ని రంగాల్లో విఫలం అయిందని అన్నారు. ఇంతవరకు నారాయణపేట నియోజ కవర్గంలో బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధే తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక తట్ట బుట్ట మట్టి వేసి ఒక్క అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలోనే జిల్లా సాధించామని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని, కలెక్టరేట్ భవనం నిర్మించామని, కరెంటు సమస్య లు పరిష్కరించామని రోడ్లు వెడల్పులు చేసుకున్నామని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వచ్చి వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందనీ అన్నారు. ప్రజలు 20 నెలలకే విసిగి పోయారని రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పట్టం కట్టడం ఖాయమని కాంగ్రెస్‌ను బొంద పెట్ట డం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో నాయ కులు పి.రాములు, భగవంతు, కుమ్మరి రాములు, జలాల్ పూర్ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు యూరియా కష్టాలు



**అమరచింత, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**

మండల కేంద్రంలోని అమర చింత ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం దగ్గర రైతులకు కావలసిన రోజుల తరబడి ఆయా ఆయా గ్రామాల నుండి కేంద్రాల్లో యూరియా కోసం షాపుల దగ్గర రైతులు పడిగాపులు కాస్తున్నారు. రైతులకు సరిపడా యూరియాని సరఫరా చేయాలని రైతులు పంట వేసిన 15 రోజుల్లో యూరియా వేయాలని, ఇప్పటివరకు యూరియా వేయలేదు లక్షల్లో పెట్టుబడి పెట్టి యూరియా వేయకపోతే నష్టం వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియాను పంపిణీ చేయాలని రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని రైతు సంఘాలు నాయకులు వెంకటే శ్వర్ రెడ్డి, రవి, రాజు, కురుమూర్తి, హనుమంతు, తదితరులు డిమాండ్ చేశారు.

**యూరియా కోసం రైతుల ఆందోళన**

**- ఎస్సై హామీతో ఆందోళన విరమణ**

**బిజినేపల్లి సెప్టెంబర్ 2 జనం సాక్షి :** సరిపడా యూరియా ఇవ్వడం లేదని బిజినేపల్లి మండల కేంద్రంలో జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై మంగళవారం వివిధ గ్రామాల రైతులు ఆందోళనకు దిగారు దాదాపు అర్ధగంట సేపు వాహనాలను అడ్డు కొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయ పనులు, ఇంటి పనులు మానుకొని గత వారం రోజులుగా పడిగాపులు కాస్తున్న యూరియా మాత్రం దొరకడం లేదని వాపోయారు సంఘటన స్థలానికి ఎస్సై శ్రీనివాసులు చేరుకొని జిల్లా వ్యవసాయ అధికారులతో ఫోన్లో మాట్లాడి రైతులకు నచ్చజెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.



## జిల్లాస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**మల్దకల్ సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారంమండల స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు క్రీడా పోటీలు జరిగాయి.ఈ క్రీడల పోటీలలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను మండల విద్యాధికారి సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్ తో పాటు డివైఎస్ జితేందర్,వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు సుహాసిని,రత్నమాల,ఆనంద్, రజనీకాంత్, సతీష్,నరసింహ, రాజు,నగేష్ బాబు,రఘు, రాజేశ్వరి,భారతి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో వైయస్సార్ పదిలం

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ బక్స్ బోర్డ్ సభ్యులు ఐఎన్‌టియుసి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**రైతుల పక్షపాతి వైయస్సార్**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు**



**బిజినేపల్లి సెప్టెంబర్ 2 జనం సాక్షి**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తన హయాంలో రైతుల పక్షపాతిగా నిరూపించుకున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే తిరుపతయ్య, జి తిరుపతయ్య, నజీర్, పాషా, పరుశు రాములు, రామ్ చందర్, వెంకటస్వామి, చందర్ గౌడ్, బంగారి పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

**మహానేత వైయస్సార్ సేవలు చిరస్మరణీయం**



**మక్తల్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :** మహానేత వైయస్సార్ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో మక్తల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి .గణేష్ కుమార్, మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, మందుల నరేందర్, కున్సి నాగేందర్, మహమ్మద్ నూరుద్దీన్, అబ్దుల్ రెహమాన్, ఓబులేష్, కల్లూరి గోవర్ధన్, శంషాద్దీన్, సాదిక్, బోయ నరసింహ, రఫ్, సురేష్ కుమార్, నరసింహ, అశోక్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు

**కాంగ్రెస్ కార్యాలయంలో దివంగత వైఎస్ ఆర్ వర్ధంతి**

**- పాల్గొన్న టీజీఎంఎఫ్సీ చైర్మన్ కొత్వాల్ తదితరులు**

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 02(జనం సాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం దివంగత మహానేత వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ




ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, చంద్రకుమార్ గౌడ్, వినోద్ కుమార్, సీజే బెనహర్, గోపాల్ యాదవ్, రాజేందర్ రెడ్డి. లింగం నాయక్, గంజి అంజనేయులు, అజ్మత్‌అలీ, అవేజ్, పీర్ సాదిక్, షాఫైనల్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట రూరల్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అచ్చంపేట స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీకి పూలమాలలు వేసి అనంతరం రాజీవ్ గాంధీ స్తూపం వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులు అర్పించి వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ గంగాపురం రాజేందర్ అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు దొడ్ల నరసయ్య యాదవ్ అచ్చంపేట మాజీ ఎంపీపీ మద్దెల రామనాథం గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించిన గొప్ప నేత వైయస్**

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 2 జనంసాక్షి**
ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్దన్ అన్నారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని, రాష్ట్ర ప్రణాళిక సంఘము ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ఆదేశానుసారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర మైనారిటీ నాయకులు సయ్యద్ అక్తర్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మైనార్టీ సెల్ అధ్యక్షులు సమద్ మియా, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, జిల్లా కార్యదర్శి రాగి వేణు అనీష్ మన్నెం యాదవ్, ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున,గంధం లక్ష్మయ్య నందిమల్ల రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగి అక్షయ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, అబ్దుల్లా, మునీంద్ర ఆసిఫ్ బజార్ పాల్గొన్నారు.

**ఘనంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ఆర్ వర్ధంతి**



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 02 :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, రైతు రుణమాఫీ,ఫీజు రీ ఎంబెర్స్ మెంట్ లాంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వై ఎస్ రాజశేఖర్ రెడ్డిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఆడెపు చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, తడక లింగం, గూడ రాజిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు పచ్చిమడ్ల సతీష్, ముస్త్యాల యాదగిరి, ఆడెపు నరేందర్, ఎండీ ఖాజా, అంబాల రాములు గౌడ్, పోతుగంటి ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, నీలం సన్నీ, అల్లం రవి, తుమ్మలపల్లి శ్రీనివాస్, పచ్చిమడ్ల వెంకటయ్య, మల్లిగారి నర్సింలు, ఇప్పకాయల రామచంద్రం, గుడాల శ్రీనివాస్, చింతల మల్లేశం, బోదాసు నాగేంద్రబాబు, నీలం చింటు, బండి శ్రీనివాస్, బబ్బూరి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

**వైయస్సార్ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**



**నంగునూరు, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**
మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతిని మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంగునూరులో వైయస్ఆర్ చిత్రపటానికి, మగ్దుంపూర్ లోని వై యస్ ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు యండి ఇమ్రాన్ మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు, రైతుల విద్యుత్ బకాయి మాఫీ చేసిన ఘనత వై యస్ ఆర్ కు దక్కిందన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ పథకం వంటి వాటిని ప్రవేశపెట్టి పేదల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం కరుణాకర్ రెడ్డి,శ్యామ్ రెడ్డి, గోనెపల్లి శ్రీనివాస్ గౌడ్, పాలెపు కనకయ్య గౌడ్, పోల్ రెడ్డి నగేశ్, బడే నవీన్, పి. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



**వైయస్సార్ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**

**నంగునూరు, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**
మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతిని మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంగునూరులో వైయస్ఆర్ చిత్రపటానికి, మగ్దుంపూర్ లోని వై యస్ ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు యండి ఇమ్రాన్ మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు, రైతుల విద్యుత్ బకాయి మాఫీ చేసిన ఘనత వై యస్ ఆర్ కు దక్కిందన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ పథకం వంటి వాటిని ప్రవేశపెట్టి పేదల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం కరుణాకర్ రెడ్డి,శ్యామ్ రెడ్డి, గోనెపల్లి శ్రీనివాస్ గౌడ్, పాలెపు కనకయ్య గౌడ్, పోల్ రెడ్డి నగేశ్, బడే నవీన్, పి. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతి**

**వెల్దండ సెప్టెంబర్ 02 ( జనంసాక్షి ) :**
వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఆయన హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిన మహానీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు మరువలేనివి అన్నారు ఈ కార్యక్రమంలో వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కొయ్యల పుల్లయ్య చిమ్ముల తిరుపతి రెడ్డి కృష్ణా ముదిరాజ్ ఎర్ర శ్రీను ముదిగొండ రమేష్ గుద్దేటి కిష్టాల్ కడారి శ్రీనివాస్ యాదవ్ ఎండి హైమద్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





# యూరియా కోసం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు రైతుల నిరసన

## వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

## యూరియా సరఫరాపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

## జడ్చర్ల కేంద్రానికి చేరిన యూరియా రేక్ కలెక్టర్‌తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే

## ప్రతి సెంటర్‌కి సమానంగా యూరియా పంపిణీ జరగాలని కలెక్టర్‌ని కోరిన ఎమ్మెల్యే

## రైతులకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే





**జడ్చర్ల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణంలో యూరియా కోసం ఉదయం నుంచి రైతులు పట్టణంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాల ముందు బారులు కట్టారు. యూరియా సరఫరా లేకపోవడంతో యూరియా ఇవ్వలేమని షాపు యజమానులు రైతులకు తెలపడంతో రైతులు ఆందోళనకు దిగారు. ఇదే క్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న ఆగ్రో రైతు సేవ కేంద్రం - 2 వద్ద రైతులు ఆందోళన చేపట్టారు.

అప్పుడే ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయానికి రావడంతో ఒక్కసారిగా రైతులందరూ మూకుమ్మడిగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందుకు చేరుకొని యూరియా అందించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కొంత సేపటికి ఎమ్మెల్యే రైతులను కార్యాలయంలోకి పిలిపించుకొని వారితో మాట్లాడి యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయడం ద్వారానే కొరత ఏర్పడిందని, మధ్యాహ్నం వరకు జడ్చర్లకు యూరియా సరఫరా అవుతుందని సాయంత్రంలోగా ప్రతి రైతుకు యూరియా అందిస్తామని తెలిపారు. రైతుల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే యూరియా సరఫరాపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి, మధ్యాహ్నం లోపే యూరియా రేక్ జడ్చర్ల కేంద్రానికి చేరుకుంటుందని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం మధ్యాహ్నం జడ్చర్ల కేంద్రానికి వచ్చిన యూరియా రేక్ ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి రైతు కోసం నేను కట్టుబడి ఉన్నానని, యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, ఒక సెంటర్ కి ఎక్కువ, ఇంకో సెంటర్ కి తక్కువ అనే పరిస్థితి జరగదని, ప్రతి రైతుకు సమానంగా, సమయానికి ఎరువులు చేరేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అన్నదాత కష్టపడి పంటలు పండిస్తారు. వారికి కావాల్సిన ఎరువులు సమయానికి అందకపోతే పంట నష్టపోతుందన్నారు. అలాంటి పరిస్థితి ఎవరికీ రానీయమని, కలెక్టర్ తో కలిసి అన్ని సెంటర్లలో సమానంగా పంపిణీ జరిగేలా నిఘా పెడతామన్నారు. రైతు కష్టమే ఈ దేశానికి జీవనాధారమని, నా నియోజకవర్గంలోని ప్రతి రైతు ధైర్యంగా పంట పండించుకునేలా నేను ఎల్లప్పుడూ మీ పక్కనే ఉంటానని హామీ ఇచ్చారు. ఎరువుల సరఫరాలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే నన్ను సంప్రదించండని, సమస్యలు తక్షణమే పరిష్కరించబడతాయని రైతులకు ధైర్యం తెలిపారు. అనంతరం ఆగ్రో సెంటర్ %-% 2 దగ్గర కు వచ్చి మళ్లీ రైతులను కలిసిన ఎమ్మెల్యే రెండు గంటల్లో యూరియా మీ సెంటర్ వద్దకు చేరుతుందని, అందరూ ప్రశాంతంగా ఉండి యూరియా తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి సరిపడా యూరియా అందుతుందని స్పష్టంగా తెలిపారు.



## వినాయక శోభయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ

**మక్తల్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి)**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం డిఎస్పి ఎన్ లింగయ్య ఉట్కూర్ లోని గణేష్ రూట్ మార్గాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఉట్కూరులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని, అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, నిమజ్జనం చేసే చెరువు దగ్గర తగిన బందోబస్తు ఏర్పాటుతోపాటు చిన్న పిల్లలు, వృద్ధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు ముందస్తు జాగ్రత్తగా గజ ఈత గాళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో శాంతియుతంగా వినాయక ఉత్సవాలు విజయవంతంగా జరిగే విధంగా చూస్తామని డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రామ్ లాల్, ఎస్సై రమేష్, గణేష్ ఉత్సాహ నిర్వాహకులు, లోకల్ మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల దగ్గర ఘనంగా అన్నదానాలు



**రాజాపూర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** మండల పరిధిలో ని ప్రతి గ్రామంలో వినాయక చవితి నుండి ప్రతి రోజు వినాయక మండపాల దగ్గర ఎవరో ఒకరు అన్నధాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అదే విధంగా రాజాపూర్ మండల కేంద్రంలో ఒకటో వార్డు లో గోనేల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం భోజన వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ భోజన వితనరణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**క్రీడాకారులకు రూ. 20 వేలు అందజేసిన సీవీఆర్**

**శివ్వంపేట సెప్టెంబర్ 2 జనంసాక్షి:**

క్రీడలతో క్రమశిక్షణ అలవాడుతూ మానసిక ఉల్లాసం లభిస్తుందని శివంపేట ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి పేర్కొన్నారు. శివ్వంపేట మండలం గోమా రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థా యి క్రీడా పోటీలను మండల విద్యా శాఖ అధికారి బుచ్చానాయక్‌తో కలిసి మంగళవారం ఆయన లాంఛనంగా ప్రారంభించా రు. పాక్స్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో కీలకమ న్నారు. పోటీలలో క్రీడా కారులు మంచి ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆయన ప్రోత్సహిస్తూ, వారి ప్రయాణ ఖర్చుల కోసం రూ. 20 వేలు వారికి అందజేశారు. అనంతరం ఎంఈఓ బుచ్చానాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడలలో రాణిం చడం గర్వకార ణమని, క్రీడల ద్వారా క్రమ శిక్షణ, ఆరోగ్యం, జట్టు భావన పెంపొందుతాయన్నా రు. రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లేలా మన విద్యార్థులు కష్టపడాలనీ సూచించారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, హెచ్ఎం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమర్జనం చేసుకోవాలి

### – చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. శీను

**చేయాల (జనంసాక్షి) ఆగస్టు 02 :** ప్రశాంత వాతావరణంలో వినాయక నిమర్జనం చేసుకోవాలని చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్కేపురం శీను, ఎస్సై వేముల నవీన్ సూచించారు. మంగళవారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ గణేష్ మండప నిర్వాహకులు నిమర్జనం రోజు ఎలాంటి గొడవలకు తావివ్వకుం డా ప్రశాంత వాతావరణంలో నిమర్జనం జరుపుకోవడానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




## వెలుగు సీసీలు బదిలీలు

**మల్దకల్ సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్లు బదిలీలయ్యారు. గత నెల29 న జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో డిఆర్‌డిఓ పిడి నర్సింగరావు, అడిషనల్ డిఆర్డిఓ సమక్షంలో క్లస్టర్ పరిధిలోని సీసీలను కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు చేపట్టారు. జయరాజు ధరూర్ నుండి మల్దకల్‌కు, రాఘవేందర్ ధరూర్ నుండి అమరవాయికు,భాష మానవపాడు నుండి ఎల్కూరుకు, రామకృష్ణ గట్టునుండి మద్దెలబండకు, బదిలీపై మల్దకల్ మండల మహిళా సమైక్యకు బదిలయ్యారు. ఇక్కడి నుండి జయన్న గద్వాల్ మండలానికి, మల్దకల్ సిసి కుర్తిరావులచెరువు క్లస్టర్ కు బదిలీ అయ్యారు.రాజు, సలోమి,వెంకటేష్ ఇటిక్యాల మండలానికి బదిలీ అయ్యారు. రవికుమార్ మద్దెలబండ నుండి బిజ్వారం, విక లాంగుల సిసి వీరమ్మ గట్టు మండలానికి, రాముడు,ధరూర్ నుండి వికలాంగుల సీసీగా మల్దకల్ కువచ్చారు.

## మహిళల, బాలికల భద్రత కై షీ టీమ్ బృందం నిరంతర నిఘా

**- రద్దీ ప్రదేశాల్లో, విద్యాసంస్థల వద్ద ఆకతాయిల పై, ప్రత్యేక దృష్టి సారింపు**

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**

జిల్లాలో మహిళల, బాలికల రక్షణకై పోలీస్ షీ టీమ్ ప్రత్యేక దృష్టి పెట్టి, ఆకతాయిలకు చెక్ పెడుతుందని,మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా షీ టీమ్ నంబర్ కాల్ చేసి సహాయం పొందాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలను, బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. షీ టీమ్ ప్రత్యేకంగా రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, స్కూల్స్, కాలేజ్ విద్యాసంస్థల వద్ద సంచరిస్తూ మహిళలను, బాలికలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గడిచిన ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ బృందం యువతులకు, విద్యార్థిని విద్యార్థులకు,పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 10 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 73 హాట్స్పాట్‌ల తనిఖీలు నిర్వహించడం జరిగిం దని అన్నారు. ఆపదకాల సమయంలో షీ టీమ్‌ను సంప్రదించాలంటే 8712670312 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాల న్నారు. షీ టీమ్ అవగాహన కార్యక్రమాలలో చైల్డ్ మ్యారేజ్,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై, ప్రస్తుతం మహిళల పట్ల జరుగు నేరాలపై, చట్టాలపై, సైబర్ నేరాలపై మానవ అక్రమ రవాణా పై, సెల్ఫ్ డిఫెన్స్, టీ సేఫ్, డయల్ 100, సోషల్ మీడియాలలో జరుగు నేరాలపై అవగాహన కల్పిస్తూ యువతను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.

# గంగాపూర్ గ్రామ అభివృద్ధే లక్ష్యం

## రూ.81 లక్షల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** గంగాపూర్ గ్రామ అభివృద్ధి లక్ష్యమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గంగాపూర్ గ్రామంలో నూతనంగా వేసిన సిసి రోడ్లను, అండర్ డ్రైనేజ్ వ్యవస్థను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద నూతన షెడ్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగాపూర్ గ్రామ పంచాయతీలో దాదాపు రూ.81 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని, గత ప్రభుత్వంలో గంగాపూర్ గ్రామానికి మూడ నిధులను రాకుండా అడ్డుపడిన దుర్వినియోగాన్ని ప్రజలు మరచిపోలేరని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో గంగాపూర్ గ్రామానికి మాత్రమే రూ.42 లక్షల మూడ నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులతో పాటు గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి కూడా కృషి చేస్తామని తెలిపారు. గంగాపూర్ ప్రజలకు సమగ్ర అభివృద్ధి అందించడమే తన ధ్యేయమని అన్నారు. లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు గారు, ఏఎంసీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.



# జోగులాంబ రైల్వే స్టేషన్ పనులు పరిశీలించిన డిఆర్ఎం

**మానవపాడు, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**
జోగులాంబ రైల్వే స్టేషన్లో జరుగుతున్న పనులను రైల్వే డిఆర్ఎం సంతోష్ కుమార్ శర్మ మంగళవారం పరిశీలించారు. రూ 10 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు, ప్లాట్ ఫామ్ హై లెవెల్ పనులను ఆయన తనిఖీ చేశారు, ప్రయాణికులకు అవసరమైన బాత్రూములు, విశ్రాంతి గదులు, విద్యుత్ సౌకర్యం అంటే పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్లను ఆదేశించారు. అన్ని పనులు పూర్తిచేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

# తనగల సీతారాం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

- వడ్డేపల్లి మాజీ జడ్పిటిసి కాశపోగు రాజు



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**
అలంపూర్ నియోజకవర్గ రైతు నాయకుడు రాజోలి, వడ్డేపల్లి మండలాల అభివృద్ధి కోసం కృషి చేసే ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారాం రెడ్డికి హృదయ పూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపినట్టు వడ్డేపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు కాశపోగు రాజు అన్నారు. రైతుల సమస్యలపై అనునిత్యం పోరాడే నాయకుడు తుమ్మిళ్ళ లిఫ్ట్ ముల కారకుడు,వడ్డేపల్లి, రాజోలి మండలాల జడ్పిటిసి లు ఎంపిపిలను సర్పంచ్ లను గెలిపించిన నాయకుడు తనగల సీతారాం రెడ్డి మరేన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకుంటున్నామని రాజు తెలిపారు.

# ప్రధానోపాధ్యాయుడుకి ఘనంగా వీడ్కోలు



**మల్దకల్ సెప్టెంబర్ 2 (జనంసాక్షి)**
మండల పరిధిలోనినేతివానిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు బదిలీపై ఉప్పేరు పాఠశాలకు వెళ్ళారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.బదిలీపై వెళ్ళిన వెంకటేశ్వర్లు చేసిన సేవలపై గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యాపరంగా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ఎల్లవేళలా తమ వంతు కర్తవ్యంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం సత్యమ్మ,అంగన్ వాడీ టీచర్ బాలమణి, మాజీ సర్పంచ్ హనుమంతు,శేషన్న, నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ యువ నాయకులు తిమ్మప్ప,తిమ్మన్న, కిష్టన్న, హనుమంతు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆదర్శ రైతు

- పాటుకాల్వను రాళ్లతో ధ్వంసం
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితుడు



**వనపర్తి కలెక్టర్ సెప్టెంబర్ 2 జనంసాక్షి :** జిల్లాలోని కొత్తకోట మండల పరిధిలో గల మీరాశి పల్లి గ్రామం చెందిన ఆదర్శ రైతు గిన్నె కొండారెడ్డి పక్క రైతును ఇబ్బందుల గురి చేస్తున్నట్లు బాధితుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బాధితుని వివరాల ప్రకారం సర్వేనెంబర్ 118/ఈ2,118/ఆ2 లో మూడు ఎకరాల 37 గుంటలో భూమి కలదు. 118/ఈ 2లో బీమా పేస్ ప్యాకేజీ 15, లోని డిస్ట్రిబ్యూటర్ నెంబర్ 8, మెయిన్ కెనాల్ పాటు కాల్వ ద్వారా పొలానికి సాగునీరు సరఫరా అయ్యేది, కానీ ఆదర్శ రైతు గిన్నె కొండారెడ్డి ఉద్దేశపూర్వకంగా పాటు కాలువను పూడ్చి వేసి కాల్వ పక్కల ప్రభుత్వం రహదారి పై కూడా రైతులు నడపకుండా అక్రమంగా దౌర్జనంగా పెద్ద పెద్ద గుండ్ల రాళ్లు వేసి ఇబ్బందులకు గురి చేసినట్లు రైతు శ్రీనివాస్ యాదవ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత బాధితులపై అధికారులు కఠిన చర్యలు తీసుకొని పాటు కాలువను పునరుదించాలని బాధితుడు కోరారు.

# అబద్ధాలకు బ్రాడ్ అంబాసిడర్ రేవంత్

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తిసెప్టెంబర్02(జనంసాక్షి):** తెలంగాణకు వరప్రదాయిని అయిన కాలేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తూ కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. అబద్దాలకు బ్రాడ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై కాంగ్రెస్ విషప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వర్ ప్రాక్టుపై ఘోష్ కమిషన్ వేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ బి.ఆర్.ఎస్ శ్రేణులు అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమము చేపట్టింది. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి, కృష్ణా నదులపై ప్రాజెక్టులు కట్టకుండా తెలంగాణకు కాంగ్రెస్, టి.డి.పి పార్టీలు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. తెలంగాణ సాధిం చిన కె.సి.ఆర్ కృష్ణా నదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మించి 12లక్షల ఎకరాలకు సాగు నీరు, అదేవిధంగా గోదావరి నదిపై రికార్డ్ స్థాయిలో 3ఏండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి 70లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి తెలంగాణను సస్య శామలం చేశారని, అటువంటి మహానా యకుని పై కమిషన్ వేసి రేవంత్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు. కేంద్ర జలవనరుల ఇంజనీర్స్ కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించి కె.సి.ఆర్ అద్భుతం సృష్టించారని కితాబు ఇచ్చిన విషయాని రేవంత్ మరవొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాటిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, పరంజ్యోతి, గులం ఖాదర్, కే మాణిక్యం, జాత్రు నాయక్, నరసింహ, విజయ్, ఉస్మాన్, నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, కంచ రవి, స్టార్ రహీం, బండారు కృష్ణ , షేక్.జహంగీర్,డేగ మహేశ్వరెడ్డి, మాధవ రెడ్డి , హేమంత్ ముదిరాజ్, సూర్యవంశం గిరి, సునిల్ వాల్మీకి, జోహెబ్ హుషన్, చిట్యాల రాము, సయ్యద్ జమీల్, సురేష్, ఏకే పాషా,బాలకృష్ణ, గోపాల్ నాయక్, బాలరాజు, ఆశన్న నాయుడు ముని కుమార్, భాను, ఆశన్న నాయుడు శంకర్, భగవంతు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాక్టీస్ టెస్ట్‌లను ఉపయోగించుకోవాలి

- ఎంఈఓ నిజాముద్దీన్

**కృష్ణ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** జిల్లావ్యాప్తంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రాక్టీస్ టెస్టులను నిర్వహిస్తున్నారని, వీటిని ప్రతి విద్యార్థి ఉపయోగించుకొని పరీక్షలు అంటే భయం పోగొట్టుకొని ప్రతి చాప్టర్లో ఉన్న క్లిష్ట సమస్యలను ఇప్పటి నుంచే సాధించేలా అలవాటు చేసుకోవాలని మండల విద్యాధికారి శ్రీ నిజాముద్దీన్ కృష్ణ ఉన్నత పాఠశాలలో పరిశీలించి పలు సూచనలు అందించారు. సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 20 వరకు నిర్వహించే చాప్టర్ వైస్ ప్రాక్టీస్ టెస్ట్ లను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని విజయవంతం చేయాలని కోరారు.





## బీఎస్పీ రాజకీయ శిక్షణ తరగతులు కరపత్రం విడుదల

**కృష్ణ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):**
బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణ మండలంలో ఆదివారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే రాజకీయ శిక్షణ తరగతులు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ మాట్లాడుతూ ఆదివారం జరగబోయే రాజకీయ శిక్షణ తరగతులకు కృష్ణ మండలం నుండి అనేక మంది నాయకులు, బహుజన వాదం తెలిసిన ప్రతి ఒక్కరు కూడా అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య మాట్లాడుతూ బహుజన వాదం తెలిసిన ప్రతి ఒక్కరు కూడా ఇంక లోతైన విశ్లేషణ చేయడానికి ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతావని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ ఇన్చార్జి పాలెం వెంకటయ్య మక్తల్ అసెంబ్లీ కోశాధికారి నేరటి మల్లికార్జున్ కృష్ణ మండల అధ్యక్షుడు చేగుంట మారెప్ప మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ మక్తల్ మండల అధ్యక్షులు భీమేష్ చేగుంట బసవరాజ్ వెంకటేష్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలలు హక్కులు, చట్టాలపై అవగాహన



**గట్టు, సెప్టెంబర్ 2(జనం సాక్షి)**
గట్టు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మహిళ శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్యర్యంలో బాలల సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం జిల్లా బాలల పరిరక్షణ అధికారి నరసింహ హాజరై మాట్లాడుతూ రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కోసం ఈ బాల రక్ష భవన్ ఏర్పాటు చేశారని, ఈ బాల రక్ష భవన్ అందిచే సేవలు గురించి, అదేవిధంగా బాల్యం పిల్లల హక్కుఅని వారు అందరూ కూడా స్వేచ్ఛ వాతావరణంలో పెరగాలని తెలిపారు. బాలలు ఎవరి నుంచైనా ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. అట్టి వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలల అందరూ కూడా కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్స్ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది నవీన్, పాఠశాల ఇచార్జ్ ఉపాధ్యాయులు నర్సింహులు, పోలీసు కానిస్టేబుల్ స్వామి,ఉపాద్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## గడ్డ గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం

**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 2( జనం సాక్షి)** మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో గడ్డ గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమంలో గణేష్ యూత్ సభ్యులు పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిపించడం జరిగింది. గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోండి

**- సమస్య పరిష్కరించమంటే పోలీసులకు ఫిర్యాదా**
**- తాగునిటి ట్యాంక్ శుద్ధి చేయమంటే కార్యదర్శి బెదిరింపులు**

**కొండాపూర్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**
గ్రామంలోని సమస్యలు పరిష్కరించని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శి మంజులపై చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు కోరుతున్నారు.మండల పరిధిలోని గంగారం గ్రామంలోని మంచినీటి ట్యాంకు గత నాలుగు సంవత్సరాలుగా శుద్ధి చేయడం లేదని గ్రామ ప్రజలు రోగాల పాడిన పడకుండా ట్యాంకును శుద్ధి చేయాలని పంచాయతీ కార్యదర్శి మంజులను ఆ గ్రామానికి చెందిన యువకులు సద్దాం హుస్సేన్,చంద్రం, అనిల్ కుమార్ లు కోరగా తమపై కార్యదర్శి దుడుసుగా ప్రవర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. గ్రామ పౌరులుగా తమకు ప్రశ్నించే హక్కు ఉందని సమాచారం ఇవ్వమంటే



దబాయింపు ఏమిటని వారు మండిపడ్డారు. గ్రామ సమస్యలపై స్పందించని పంచాయతీ కార్యదర్శి పై వెంటనే చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని మంచినీటి ట్యాంకు శుద్ధి చేయాలని, గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## గ్రామా పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కొండాపూర్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ మంగళవారం ఎంపీడీవో ఆఫీస్ ముందు సిపిఎం నాయకుల సమక్షంలో ధర్నా చేసి తమ సమస్యలను ఎంపీడీవో కు వినతి పత్రం అందించారు. అనంతరం మండల నాయకులు కే. రాజయ్య మాట్లాడుతూ.. జీవో నెంబర్ 51 సంవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిర్లన్నిటిని కొనసాగించాలని గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం అందించే సరుకులు, సబ్బులు, బెల్లం, సంవత్సరానికి రెండు జతలు బట్టలు, బూట్లు,నూనె,ప్రతి కార్మికుడికి 500 మంది చొప్పున ఒక కార్మికుడికి రూ.9,500 జీతం ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. ధర్నా లో పంచాయతీ కార్మికులతో చర్చిస్తుండగా వారికి అవి ఏమి అందడం లేదని, వచ్చే జీతం లో కూడా కొందరికి కోసమేరుపులాగా స్థానిక అధికారులు వెయ్యి రూపాయలు కట్ చేస్తున్నారని తమ దృష్టికి తీసుకువచ్చార న్నారు. వెంటనే వారికి ఇవ్వాల్సిన మొత్తం వేతనం ఇవ్వాల్సిన సరుకులు ప్రతి కార్మికునికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆన రోగ్యానికి గురి అయి చనిపోయిన కారు కార్మికుడికి దాహన సంస్కారాల కింద 20వేల రూపాయలు పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తే 20 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలనీ వారి స్థానంలో కుటుంబీకులనే పనిలో పెట్టుకోవాలి రిటర్మెంట్ బెనిఫిట్ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు గ్రామపంచాయతీ కార్మికులకు కలిగించాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చినటువంటి వాగ్దానాలు తూచా తప్పకుండా అమలు చేయాలనీ వారికి జీతం తక్కువ అందులో పట్టుకొని ఇవ్వడం దుర్మార్గమన్నారు. సంజీవులు, వెంకయ్య,విజేందర్,కృష్ణ, కమలమ్మ, సంతోష, ఆంజనేయులు, కిషన్, సంతోష, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 2 (జనం సాక్షి) :** బిఆర్ఎస్ హయంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం 9227 మంది పేర్లను నమోదు చెయ్యగా 2019 మంజూరైన కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అందజే శారు. నారాయణఖేడ్ పట్టణంతో పాటు, నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్ , మద్వార్, మనూరు మండలం ఎల్గోయి, నాగల్ లిగిద్ద మండలం ముక్తాపూర్ గ్రామాలలో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కమలాపూర్ గ్రామ చెరువును సందర్శించిన రాష్ట్ర టూరిజం శాఖ అధికారులు ప్రభుత్వ ఆదేశాలతో టూరిజం అభివృద్ధికి అనుకూలంగా ఏరియా తో పాటు అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు అభిప్రాయాలు తెలిపారు. తాసిల్దార్లు శివకృష్ణ, విష్ణు సాగర్, డిప్యూటీ తాసిల్దార్ రాజు పటేల్, ఎంపీడీవో లు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, మహేశ్వర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహేర్ అలీ, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, సత్యం సేట్ పాల్గొన్నారు.

## శోభాయమానంగా శ్రీ మల్లికార్జున స్వామి పల్లకి సేవ

**హాజరైన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**

**మొగుడంపల్లి, సెప్టెంబర్ 2(జనం సాక్షి):**
మండల పరిధిలోని ధనశ్రీ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి పల్లకీ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమన్నికి జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు హాజరుయారు. వారిని ధనశ్రీ మాజీ సర్పంచ్ హస్బి రాజు శాలువాతో సన్మానించారు. అనంతరం స్వామిని దర్శించుకొని వెళ్లరు. ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు . చిన్న పిల్లల నృత్యం,దండియా, వేద పురోహితులు, పురోతుల నృత్యం అందరిని అలరించాయి. ఈ ఊరేగింపు సమయంలో భక్తులు భక్తిపూర్వకంగా ప్రార్ధనలు చేస్తూ, స్వామి ఆశీస్సులు పొందుతారు. ఈ ఉత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని అందించడమే కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతిని పెంపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. పల్లకీ ఉత్సవం



ఆలయ ప్రాంగణం నుండి హనుమాన్ మందిరం వరకు కొనసాగింది.

## మీసేవలపై దాడులు చేస్తే చర్యలు

**నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్**

**అచ్చంపేట సెప్టెంబర్ 2 జనం సాక్షి :**
విధి నిర్వహణలో ఉన్న మీసేవ ఉద్యోగులపై దాడి చేసి విధులకు ఆటంకం కలిగించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో హెచ్చరించారు. సోమవారం నాడు బల్మూర్ మండల కేంద్రంలోని మీ సేవా నిర్వాహకుడు ఆర్. శక్రూ నాయక్ కేంద్రంపై వ్యక్తి దాడి చేసి కేంద్రంలోని ల్యాప్టాప్‌తో పాటు ఇతర కంప్యూటర్ పరికరాలను ధ్వంసం చేయగా న్యాయం కోరుతూ తనను కలిసిన మీసేవా నిర్వాహకుల నుండి వినతి పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి అనుసందానంగా మీ సేవా ద్వారా సేవలందిస్తున్న నిర్వాహకులపై దాడి చేసినా, కేంద్రంలోని కంప్యూటర్, ప్రింటర్లతో పాటు ఇతరత్రా వస్తువులను ధ్వంసం చేసినా భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 121, 122 మరియు 132 ప్రకారం తీవ్రమైనా నేరంగా పరిగణించబడడము జరుగుతుందని. అట్టి వారికి 2 నుండి 10 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు జరిమానాకు కూడా బాధ్యులవుతారని హెచ్చరించారు. పౌర సేవలలో మీ సేవా నిర్వాహకుల ద్వారా అసౌఖర్యము కలిగితే తమ దృష్టికి తీసుకురావాలని, చట్టాని చేతులలోకి తీసుకోరాదని ఈ సందర్భంగా ఆయన హితువు పలికారు.

# పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ సంతోష్





**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**
పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి-2025 ఫలితాలలో రాష్ట్రంలో 32వ స్థానంలో నుండి 26వ స్థానానికి చేరుకుని 10.36% వృద్ధితో మంచి ఫలితాలు సాధించిందని తెలిపారు. ఈ విజయానికి తోడ్పడిన అధికారులు, ఉపాధ్యాయులను అభినందిస్తూ, ఈసారి మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈనెల 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి చేతుల మీదుగా ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేయనున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధిలో విద్య అత్యంత కీలకమని గుర్తుచేస్తూ "తెలంగాణ రైజింగ్ 2047" ప్రణాళికలో విద్యార్థులకు నాణ్యమైన జ్ఞానం,నైపుణ్యాలను అందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి నెలా పాఠశాలల హాజరు,బోధన నాణ్యత,విద్యార్థుల అభివృద్ధి పై సమగ్ర సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎస్సీ సంక్షేమశాఖ అధికారి నుషిత,బిసి సంక్షేమ అధికారి అక్బర్ పాషా,అన్ని మండలాల విద్యాధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, కేజీబీబీ ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేయూత అందించిన కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్

### 6 పాఠశాలలకు స్టేషనరీ, బెల్ట్, ఐడి కార్డ్స్ అందజేత

**సంగారెడ్డి, సెప్టెంబర్ 03( జనం సాక్షి)**
సామాజిక సేవలు ముందు వరసలో ఉన్న శ్రీ కొమ్మూరి చారిటబుల్ వ్యవస్థాపకులు సంతోషమ్మ, డాక్టర్ శ్రీనివాస్ దంపతులు విద్యార్థులకు తమ వంతు బాధ్యతగా చేయూతనందించారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని ఆరు పాఠశాలల విద్యార్థులకు స్టేషనరీ తో పాటు బెల్ట్, ఐడి కార్డ్ ఉచితంగా అందజేశారు. మంగళవారం మునిపల్లి మండలంలోని కంకోల్ ప్రాథమిక పాఠశాల,పోల్కంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు బెల్టు ఐడి కార్డులు అందజేశారు. అలాగే హరిజనవాడ ప్రాథమిక పాఠశాల,గొర్రెగట్టు ప్రాథమిక పాఠశాల ,పిల్లోడి ప్రాథమికోన్నత పాఠశాల బోడ్షెట్ పల్లి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ బుక్స్, స్టేషనరీ వస్తువులను " శ్రీ కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు సంతోషమ్మ, శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక సేవలు చేయాలనే సంకల్పంతో శ్రీ కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రస్ట్ ద్వారా మారుమూల గ్రామాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా అనేక పాఠశాలలకు విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ అందించడం జరిగిందని వారు గుర్తు చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు వారికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల విద్యాధికారి బీమ్ సింగ్, మండల నోడల్ అధికారి భాస్కర్ , మండల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు తుకారాం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# భారీ విపత్తులను అధిగమించే విధంగా శాశ్వత నిర్మాణాలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 2 (జనం సాక్షి):** భవిష్యత్తులో జిల్లాలో భారీ విపత్తులను అధిగమించే విధంగా శాశ్వత పరిష్కారం దిశగా నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం చేగుంట మండల కేంద్రంలో అనంతసాగర్ గ్రామంలో వర్షాల తాకిడికి దెబ్బతిన్న ఇండ్లను, ఇబ్రహీంపూర్ లో రోడ్డు మరమ్మత్తులకు గురైన దానిని సంబంధిత రెవెన్యూ, పంచాయతీరాజ్, హౌసింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు వరదల వలన అపార నష్టం వాటిల్లిన మేరకు క్షేత్రస్థాయిలో నష్ట అంచనాలు జరుగుతున్నాయన్నారు. హవేలీ ఘన్పూర్, శంకరంపేట, రామాయంపేట, చేగుంట పెద్ద మండలాల్లో పెద్ద ఎత్తున వరద నష్టం వలన కల్వర్టులు కాజ్వేలు, రోడ్లు కోతలకు గురైనవని వివరించారు. తాత్కాలిక మరమ్మతులు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లాలో పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు 1000 ఇల్లు , పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లు, చాలా చోట్ల ఉన్నాయని అంచనాల ప్రకారం నష్టపరిహారం అందిస్తామని వివరించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సెప్టెంబర్ నెలలో కూడా భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు అప్రమత్తంగా ఉంటూ వర్షాలు వరదలు వలన వాగులు వంతెనలు వరద ఉధృతితో ప్రమాదకరస్థాయితో ప్రవహిస్తాయని దాటే ప్రయత్నం చేయకూడదని స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ బాధ్యతగా వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకోవాలని డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు సోకకుండా ఉంటాయని చెప్పారు. జిల్లాలో వారం రోజులపాటు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమ నిర్వహిస్తున్నామని పంచాయతీ సెక్రెటరీ ఆశలు ఏఎన్ఎం ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహిస్తూ ఎవరికైనా జ్వరాలు ఉంటే చికిత్సల నిమిత్తం పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ప్రజలందరూ స్వీయ నియంత్రణ పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ సంక్షేమ పథకాలు

### - రేషన్ కార్డులు పంపిణీ చేసిన మహమ్మద్ సిరాజ్

**మానవపాడు, సెప్టెంబర్ 1 (జనం సాక్షి)**
డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు,అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండల పరిధిలోని పెద్ద పోతులపాడు గ్రామంలో మంగళవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహమ్మద్ సిరాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట ప్రభుత్వం మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, వెంకటేష్, సురేష్, ప్రేమ రాజు, సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్య భారత్ వారి సహకారంతో పెంచికలపాడులో ఉచిత వైద్య శిబిరం



**గట్టు, సెప్టెంబర్ 2 (జనం సాక్షి) :** గట్టు మండలం పెంచికలపాడు గ్రామంలో హెల్త్ చెకప్ చేయడం జరిగింది. అలాగే బిపి, షుగర్ టెస్ట్‌లు నిర్వహించి వారికి మెడిసిన్ ఇవ్వడం జరిగింది. డాక్టర్ మురళి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు అంటే సంవత్సరంలో కొన్ని ప్రత్యేకసమయాల్లో వచ్చే అంటువ్యాధులు ఇవి వాతావరణంలో మార్పులు, వైరస్లు ఇతర కారకాల వల్ల వస్తాయి. ఉదాహరణకు, జలుబు, జ్వరం, దగ్గు, సీజనల్ వ్యాధులు అన్నారు.

# మానవత్వం చాటుకున్న యువ నాయకుడు అందె నాని బాబు



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 02 :** చేర్యాల పట్టణంలోనీ ఆర్టిఏ ఆఫీస్ ముందు బచ్చన్నపేట మండలం దబ్బగుంటపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన శ్రీకాంత్ కు మంగళవారం ప్రమాదవశాత్తు బైక్ పై నుండి తీవ్ర గాయాలు కావడంతో అటుగా వెళ్తున్న జనగామ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి 108 సమాచారం ఇచ్చి దగ్గరుండి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేపించి వారి కుటుంబానికి సమాచారం అందించారు. గాయపడిన వ్యక్తి కుటుంబ సభ్యులు వచ్చేవరకు ఆసుపత్రిలోనే ఉండటంతో ఆపద సమయంలో మానవత్వం చాటిన అందె నాని బాబు కు మేడబోయిన శ్రీకాంత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయం తెలిసిన పలువురు ఆపద సమయంలో వెంటనే స్పందించి గొప్ప మనసు చాటుకున్న నాని బాబు నీ పలువురు అభినందించారు.

# కాలని లడ్డు లక్ష పదివేలు



**అమీన్పూర్, సెప్టెంబర్ 2 (జనం సాక్షి) :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లడ్డు వేలంలో లక్షల పలుకుతుంది. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడా యాక్సిస్ పాప హోమ్స్ కాలనీలో గణపతి లడ్డు వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో కాలనీ చెందిన రామ్మోహన్ రెడ్డి రూ. 1.10 లక్షలకు లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్, కాలనీవాసులు రామ్మోహన్ రెడ్డిని అభినందించారు.



## గోష్ కమిషన్ తూష్ అయ్యింది

**- కాళేశ్వరంపై కాంగ్రెస్ వీ బూరద రాజకీయాలు**

**- బీఆర్ఎస్ నేతలు చంద్రాగౌడ్, రమణ గౌడ్**

**శివ్వంపేట సెప్టెంబర్ 2 జనంసాక్షి :** కాళేశ్వరం పై ఘోష్ కమిషన్, తూష్ కమిషన్ అయ్యిందని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్‌లు విమర్శించారు. మంగళవారం మండల కేంద్రమైన శివంపేట బిఆర్ఎస్ నాయకులతో కలసి వారు విలేఖరులతో మాట్లాడారు. ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డైవర్షన్ రాజకీయాలు చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాలేశ్వరంపై బురద జల్లే రాజకీయ కుట్ర చేస్తుందని దుయ్యబట్టారు. ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

## అట్టహాసంగా గణపతి హెూమం



**పాపన్నపేట, ఆగస్టు 2 (జనంసాక్షి) :**
అర్చకుల వేద మంత్రోచ్చరణల మధ్య పూజలు అంగరంగ వైభవంగా సాగాయి. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పాపన్నపేట నవయువ సేవా సంఘం గణేష్ మండపం వద్ద మంగళవారం అర్చకులు డిగంబర, శేషాద్రి శర్మలు గణపతి హెూమం అట్టహసంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. గణపతి హెూమం దాతగా లింగంపేట నరేందర్ గౌడ్,అన్నప్రసాద దాతగా గజవాడ రాజేశ్వర్ గుప్తలు వ్యవహరించారు. నవయువ సేవా సంఘం సభ్యులు,తదితరులు ఉన్నారు.

## గణేష్ మండపం వద్ద అన్నదానం

**కౌడిపల్లి సెప్టెంబర్ 02,(జనంసాక్షి)**
మెదక్ జిల్లా కౌడిపల్లిలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశుడి మండపం వద్ద మంగళవారం రోజు మధ్యాహ్నం హనుమాన్ యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గణనాథుడి వద్ద తీర్థ ప్రసాదాలు స్వీకరించి అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు గణేష్, మహేష్, శివమణి, మణికిరణ్, నవీన్, చిన్న, కార్తీక్, విహాస్, లోకేష్, అనిల్, చందు,తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శనగర్ కాలనీలో లడ్డు రూ.36 వేలు

**సంగారెడ్డి, సెప్టెంబర్ 02( జనం సాక్షి) :** పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల ఆదర్శ్ నగర్ కాలనీలోని ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మంటపం వినాయకుని చేతిలోని లడ్డు వేలంపాటలో రూ. 36 వేలు పలికింది. కాలనీ అధ్యక్షులు కే. శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాట హెూరాహెూరీగా జరిగిందన్నారు. కాలనీకి చెందిన శ్రీనివాస్ నాయక్ రూ. 35 వెలు పాట పాడగా అదే కాలానికి చెందిన రూమాండ్ల వెంకటేశం రూ. 36వేలకు లడ్డును తగ్గించుకున్నట్లు తెలిపారు.

## బోర్ మోటార్‌ను ఏర్పాటు చేయించిన మాజీ జడ్పీటీసీ

**శివ్వంపేట సెప్టెంబర్ 2 జనంసాక్షి:**
మండల కేంద్రమేన శివ్వంపేటలో ఐదు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో గ్రామంలోని 2, 7, 8, 9 వార్డుల ప్రజలు తీవ్ర నీటి సమస్య ఎదుర్కొంటున్నారన్నా విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో అయన వెంటనే స్పందించి తన సొంత నిధుల నుంచి 15 వేల విలువ చేసే నూతన జట్ పంపు, బోరు మోటార్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, వార్డు సభ్యులు బిజిలిపురం కృష్ణ, వంజరి కొండల్, నాయకులు బాసంపల్లి రామాగౌడ్, దొడ్ల అశోక్, కమలయ్యగారి యాదగిరి, గౌడిగూడెపు నర్సింలు, కొత్తపేట రాములు, బండ అంజయ్య, క్యాసని వెంకటేష్, శేషని లచ్చయ్య, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో కార్యాలయం ముందు పరిశుద్ధ్య కార్మికుల ధర్నా

**శివ్వంపేట సెప్టెంబర్ 2 జనంసాక్షి :** ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీ కార్మికుల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో



కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఆ తర్వాత ఎంపీఓ తిరుపతిరెడ్డి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం చెయ్యాలని, మల్టీ పర్పస్ పని విధానం రద్దు చెయ్యాలని, 2 నుంచి 8 నెలల వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలన్నారు. అలాగే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పీ ఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నం.51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి, కేటాగిరి వారీగా వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారిలో ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తూ, రూ. 10 లక్షల భిమా, రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని అదేవిధంగా పోతులబోగూడ లో తొలగించిన గ్రామ పంచాయతీ కార్మికుల్ని వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని, అదేవిధంగా పెండింగ్ జీతాల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్తామని పారిశుద్ధ్య కార్మికుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ కోశాధికారి వసంత బిక్షపతి, బిక్షపతి, భాగయ్య మల్లేశం, చంద్రయ్య, సంజీవ, రాములు, పద్మ, శ్రీకాంత్, స్వామి, నరసింహులు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ. ప్రభాకర్**

**రాయికోడ్, సెప్టెంబర్ 2,(జనం సాక్షి)**
భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ వివిధ రోగాల బారిన పడకుండా ముందస్తుగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం సింగితం గ్రామంలో ముందు జాగ్రత్తగా కాంగ్రెస్ నాయకులతో కలిసి గడ్డి, దోమల మందును పిచికారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలయ్య వీరేశం ఎండి రఫీక్ మియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మూసా పటేల్ సిద్ధారెడ్డి శేఖర్ శాంతప్ప రాజు సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు శుభ్రత లోపిస్తే చర్యలు

**- మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్**



**న్యాల్ కల్, సెప్టెంబర్ 02, (జనం సాక్షి) :** జూలై, ఆగస్టు మాసంలో మండలంలో విస్తారంగా కురిసిన భారీ వర్షాలతో.. శుద్ధి జలం కలుషితం అయ్యే ఆస్కారం అధికంగా ఉంటుందని, శుభ్రత లేని నీటిని సరఫరా చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గూడెం శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని తాటిపల్లి గ్రామంలో తాగునీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ పథకాలను పరిశీలించారు. ఉపరి తల నీటి ట్యాంకు పైకి వెళ్లి ట్యాంకులోని త్రాగునీటిని, పారిశుద్ధ్యాన్ని నేరుగా పరిశీలించారు. మండలంలో ఉపరితల, చిన్నపాటి నీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తో ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పైప్ లైన్ లీకేజీలను వెంటనే మరమ్మత్తులు చేపట్టి తాగునీరు కలుషితం కాకుండా ఎంపీఓ, ఆయా గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. కలుషిత నీరు త్రాగి ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఎంపీఓ, గ్రామ పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.





## ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం తనిఖీ

**నంగునూరు, సెప్టెంబరు 2 (జనం సాక్షి)**
నంగునూరులోని ఆగ్రోస్ రైతు కేంద్రంలో మంగళవారం నంగునూరు తహశీల్దార్ సరిత, రాజగోపాల్ పేట ఎస్సై టి వివేక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా స్టాకు వివరాలను పరిశీలించారు. యూరియా స్టాక్ వచ్చిన వెంటనే త్వరితగతిన రైతులకు పంపిణీ చేయాలని చెప్పారు. యూరియా పంపిణీ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

## రైతులు పంట నష్టం వివరాలు అందించండి

**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 02 ( జనం సాక్షి)** భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులు తమ వివరాలు అందజేయాలని చిన్న శంకరంపేట మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ సూచించారు. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్,బ్యాంక్ ఖాతా బుక్, జిరాక్సును,రెండు రోజుల్లోగా వ్యవసాయ అధికారులకు సమర్పించాలని కోరారు. ఇసుక మేటలు వేసిన పొలాల రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. జిరాక్సులు వ్యవసాయ అధికారులకు రెండు రోజుల్లో అందించాలని రైతులకు సూచించారు.

# బిఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో











**సిద్దిపేట్ - హన్మకొండ వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా నిలిచిపోయిన వాహనాలు**

**నంగునూరు, సెప్టెంబర్ 2 (జనం సాక్షి) :** కాళేశ్వరం ప్రాజెక్టు విచారణలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావులపై సిబిఐ విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిఫార్సు చేయడాన్ని నిరసిస్తూ నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఆందోళనకు దిగారు. మండలంలోని పాలమాకుల వద్ద ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన తెలిపారు. ఈ నిరసనలో భాగంగా సిద్దిపేట-హన్మకొండ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య,అనగోని లింగం గౌడ్, కోల రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి లు మాట్లాడుతూ, ప్రతిపక్షాలను అణచివేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దువ్వల మల్లయ్య, వేముల వెంకటరెడ్డి, కిష్టారెడ్డి, కూతురు రాజిరెడ్డి, షరీఫ్, ఐలయ్య, వేణు చక్రవర్తి మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ యువజన నాయకులు,విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు : బిఆర్ఎస్**

**వెల్దండ సెప్టెంబర్ 02 ( జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజకీయ కక్షలకు పాల్ప డుతున్నాడని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి విమర్శించారు. వెల్దండ మండల కేంద్రంలో మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ వ్యవహార శైలిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్న విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. మం డల నాయకులు జంగిలి ప్రసాద్,పోలే అశోక్,తగుళ్ల కొండల్ యాదవ్, సిర్శనగండ్ల శేఖర్,మట్ట రఘు గౌడ్, బార్కం గణేష్,బిట్టి సైదులు,పిల్లి శ్రీను, సడమోని బాలకృష్ణ, మందిరం మల్లేష్, ఈదులపల్లి శ్రీనివాసులు, గోరటి దశరథము, ఎండి అన్వర్, రాజు, రమేష్, జహీర్లు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాలేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా సత్యనారాయణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు, తన్నీరు హరీష్ రావు పై అక్రమ సిబిఐ కేసులు పెట్టి నిర్బంధించే ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదు,అక్రమ కేసులను బి ఆర్ఎస్ పార్టీ మీ తాటాకు చప్పుళ్లకు ఎన్నడూ బెదురు కోదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గురు లింగప్ప, పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అన్సారీ, కార్యదర్శి చెన్నారెడ్డి, వెంకట్ రాములు శేఖర్ రెడ్డి ప్రతాపరెడ్డి సురేందర్ రెడ్డి రామ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి గట్టు రఘు లక్ష్మీపూర్ రాజు మాజీ సర్పంచ్ మోహన్, కోళ్ల నరేష్,జిలాల్పూర్ చెన్నారెడ్డి వెంకట్ మల్కోడు అనిల్, దేవరాజ్, కావాలి వెంకటేష్, బుడ్డ రఘు శశికాంత్, శ్రీధర్, మైనార్టీ నాయకులు ఇమ్రాన్ పాల్గొన్నారు.

**కాలేశ్వరంపై సిబిఐ విచారణకు నిరసన**

**రాయికోడు, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**

కాలేశ్వరంపై సిబిఐ విచారణను నిరసిస్తూ రాయికోడు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన రాయికోడ్ లోని వీరభద్రేశ్వర కమాన్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, పార్టీ యూత్ అధ్యక్షులు అంజి, వరం మాజీ వైస్ చైర్మన్ తుకారం,కో ఆప్షన్ మాజీ నెంబర్ ఆబేద్ అలీ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర, బిసి సంఘం అధ్యక్షులు ఆంజనేయులు,మండల నాయకులు రవీందర్ కుమార్ , కాశి బసవరాజ్ పటేల్, మాజీ సర్పంచులు హనుమంతు ,ప్రవీణ్ కుమార్, కృష్ణారెడ్డి, శంకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేష్ అశోక్ రత్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఖేడ్‌లో బిఆర్ఎస్ ధర్నా, రాస్తారోకో**

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి నాయకత్వంలో,

కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా, రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ వైస్ చైర్మన్ పరశురాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీలు రవీందర్ నాయక్ ,ముజామిల్,మాజీ మండల కాప్షన్ సభ్యులు నవాబ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ పాల్గొన్నారు.

## తీరనున్న యూరియా సమస్య

టన్నులు యూరియా రేక్ వచ్చిందని తెలిపారు. ఇందులో మహబూబ్ నగర్‌కు 550 మెట్రిక్ టన్నులు,నాగర్ కర్నూల్‌కు 650 మెట్రిక్ టన్నులు,నారాయణ పేటకు 300 మెట్రిక్ టన్నుల యూరియా జడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్ షెడ్ కు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. మహబూబ్ నగర్‌కు వచ్చిన 550 మెట్రిక్ టన్నుల యూరియాను అన్ని మండలాలకు అవసరం బట్టి సరఫరా చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కల్జెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

## చినుకు పడితే రోడ్డంతా చిత్తడే

ప్రమాదకరంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రామాపురం చంద్రాయన్ పల్లి రహ దారికి నిధులు మం జూరై స్థానిక ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ భూమి పూజ నిర్వహించారు,కానీ ఇప్పటికీ రోడ్డు నిర్మాణ పనులు మొదలు కాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని అధికారులు కాంట్రాక్టర్లు త్వరగా రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని లేనిపక్షంలో ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ 30 పోలీస్ ఆక్ట్ సెప్టెంబర్ 30వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమ తులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరే గింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభ లు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండాపై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వా హకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే



అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్ట పరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హు లవుతా రని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకుని అనుమతులు తీసుకోవాలని ఎస్పి స్పష్టం చేశారు.

## గ్రామపంచాయతీ తుది ఓటర్ల జాబితా సిద్ధం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 2 ( జనం సాక్షి ):**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా జిల్లాలోని వార్డులలో గ్రామపంచాయతీలలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. తుది ఓటర్ జాబితా మంగళవారం సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో 21 మండలాలలోని 492 గ్రామపంచాయతీలలో 4220 వార్డులకు గాను 4220 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా ఓటర్లు 2,71,787 ఉండగా పురుషులు 2,51,532 ఇతరులు 8 మొత్తంగా 5,23,327 ఓటర్లు ఉన్నట్లు తెలియజేశారు.

